విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

మంగళవారం 19 నవంబర్ 2024 8 పేజీలు

ఎర్రగుంటపల్లి సచివాలయంలో ఇళ్ల స్థలాల అర్జీలను సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ అందజేస్తున్న దృశ్యం

వెంకటాపురం సచివాలయం వద్ద ఇళ్ల స్థలాల కోసం ధర్నాలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్

గూట్లపాడు సచివాలయం వద్ద ఆందోళనలు చేస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

సీపీఐ, బీకేఎంయూ ఇళ్ల స్థలాల కార్యక్రమం విజయవంతం

ఇళ్ల స్థలాల హామీ అమలు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో- ఏలూరు

ఇళ్ల స్థలం లేని పేదలకు గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాలలో 2 సెంట్లు ఇంటి స్థలంతోపాటు, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేయాలని కోరుతూ సీపీఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయూ) ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో సచివాలయాల వద్ద లబ్ధిదారులతో కలిసి వినతి పత్రాలు అందజేసే కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఏలూరు జిల్లాలో చింతలపూడి మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, సీపీఐ మండల కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,తదితరులు, ఏలూరు నగరంలో సిపిఐ 16వ డివిజన్, 1వ డివిజన్‌లో జరిగిన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్, ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పులూరు హేమ శంకర్, ఏలూరు రూరల్ మండలం చాటపురం గ్రామంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి,బి.కె. ఎం.యు. జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే జంగారెడ్డిగూడెంలో మండల కార్యదర్శి జె.వి రమణ రాజు, టి.నరసాపురంలో బి.కె.ఎం.యు జిల్లా కార్యదర్శి కుంచే వసంతరావు, కొయ్యలగూడెంలో జరిగిన కార్యక్రమంలో మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు, కుక్కునూరులో మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి, కామవరపుకోట మండలంలో జరిగిన కార్యక్రమంలో మండల కార్యదర్శి టీవీఎస్ రాజు, సహాయ కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు, ద్వారకా తిరుమల మండలంలో మండల కార్యదర్శి గోలిమే బాల యేసు పాల్గొన్నారు.

భీమవరం: పశ్చిమగోదావరి జిల్లాలో సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు భీమవరం రూరల్ మండలం కొత్త పూసలమర్రు గ్రామ సచివాలయం వద్ద పాల్గొన్నారు. రూరల్ మండలం నాగిడి పాలెం సచివాలయంలో భీమవరం రూరల్ మండల కార్యదర్శి ఎం. సీతారాం ప్రసాద్, ఉండిలో ఏరియా సమితి కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు, తణుకులో పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, తాడేపల్లిగూడెంలో పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు, పెంటపాడులో సిపిఐ మండల కార్యదర్శి కళింగ లక్ష్మణరావు, విస్సాకోడేరు మండలంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లుబోయిన రంగారావు, నరసాపురంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షురాలు నెక్కంటి జగదాంబ, ఇరగ వరం మండలం తూర్పు విప్పరు సచివాలయం వద్ద మండల కార్యదర్శి నామన వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు రూరల్ మండలం చాటపర్రు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు) ఏలూరు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు తదితరులు

సీపీఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నాలో బికెయంయు పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణరావు తదితరులు

- రాజమండ్రిలో వందలాది మంది హాజరు
- కొన్ని సచివాలయాలుకు తాళం వేసుకుని వెళ్లిన వైనం
- మీ దరఖాస్తులను మేము తీసుకోమని కొన్ని సచివాలయల కార్యదర్శుల వింత పొగడ
- ప్రజలకు ఇల్లు వచ్చేవరకు వరకూ సీపీఐ దశల వారి పోరాటం
- జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పిలుపు

ఇళ్ల స్థలాల కోసం క్యూ కట్టిన ప్రజలు

విశాలాంధ్ర బ్యూరో - తూర్పుగోదావరి : గత వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల పట్టాలు కు స్థలం చూపించ కుండా ఉన్నవారందరికీ గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇవ్వాలని ఇల్లు లేని పేదలం దరకు ఇళ్ల స్థలాలు మం జూరు చేయాలని సీపీఐ -ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్తంగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తూర్పు గోదావరి జిల్లాలో ▶మిగతా 2లో..

సైబర్ నేరాలపై అవగాహన : కలెక్టర్

విశాలాంధ్ర- ఏలూరు: ప్రస్తుతం సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ పూర్తిగా అవగాహన కలిగివుండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నెంబరు డయల్ చేసి సమాచారం అందించాలన్నారు. అదే విధంగా ఇందుకు నిర్ధేశించిన వెబ్ సైట్ www.cybercrime.gov.in సందర్శించవచ్చున్నారు. సైబర్ నేరాలపట్ల అందరిలో

అవగాహన కలిగించాలనే ఉద్దేశ్యంతో జిల్లా అధికారులు కూడా అవగాహన కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్‌కు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. సైబర్ క్రైమ్ ఎస్.ఐ. బి.మధు వెంకట రాజా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ సైబర్ నేరాల తీరును వివరిస్తూ,వాటి పట్ల ఏ విధంగా అప్రమత్తంగా ఉండాలో వివరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వర రావు, ఆర్డిఓ అచ్యుత అంబరీష్, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, డిప్యూటీ కలెక్టర్లు, కె. భాస్కరరావు, ఎం. ముక్కంటి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలం మంజూరు చేయాలి

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ

విశాలాంధ్ర చింతలపూడి: అర్హులైన పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయించాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు, ఏలూరు జిల్లా ఇన్చార్జి అక్కినేని వనజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రవ్యాప్త పిలుపులో సోమవారం చింతలపూడి మండలం ఎర్రగుంటపల్లి సచివాలయంలో ఇళ్ల స్థలాల అర్జీల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కినేని వనజ మాట్లాడుతూ గత ప్రభుత్వ పట్టణాల్లో ఒక సెంటు గ్రామీణ ప్రాంతాల్లో కేటాయించిందని దీనివలన లబ్ధిదారులు ఇల్లు కట్టుకొని నివాసం ఉండడానికి అనేక ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో వాగ్ధానం చేసిన విధంగా పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇంటి స్థలం కేటాయించాలన్నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇనుము, ఇటుక, చిప్స్,సిమెంట్, తదితర ధరలు పెరిగిన మూలంగా ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ అర్జీల సమర్పణ కార్యక్రమంలో సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య, సహాయ కార్యదర్శి పుల్లూరి సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలో రేచర్ల గ్రామ సచివాలయం వద్ద సీపీఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య, ఎండపల్లిలో మస్తాన్, చింతలపూడి సచివాలయంలో కాలేషా, చింతల పూడి సచివాలయం-4లో తాడిగడప మాణిక్యాలరావు, సచివాలయం-2లో బోడ వజ్రం ఆధ్వర్యంలో ఇళ్ల స్థలా లకు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి తొర్లపాటి బాబు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎం లాజరు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల హామీ అమలు చేయాలి : డేగా

విశాలాంధ్ర ఏలూరు: కూటమి ప్రభుత్వం ఇళ్ల స్థలాల హామీని అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ పిలుపునిచ్చారు. సీపీఐ 1వ డివిజన్ వెంకటాపురం సచివాలయం వద్ద ఇళ్ల స్థలాల లబ్ధిదారులతో కలసి డివిజన్ కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మీ ఇందిర ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించి సచివాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డేగా ప్రభాకర్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం పేద ప్రజలకు చాలీ చాలకుండా పట్టణ ప్రాంతాల్లో ఒక సెంటు,గ్రామీణ ప్రాంతాల్లో ఒకటిన్నర సెంటు మాత్రమే కేటాయించారని విమర్శించారు.ఆనాటి నుంచి భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) వ్యవసాయ కార్మిక సంఘం అనేక దఫాలుగా ఇంటి స్థలాలను పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు,గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అనేక ఉద్యమాలు నిర్వహించిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో పేద ప్రజలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలం మంజూరు చేస్తామని ఇచ్చిన హామీని తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన గృహ నిర్మాణ వ్యయాన్ని పరిగణనలోకి తీసుకుని ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసి ఐదేళ్లు పూర్తి కావస్తున్నా నేటికీ ఆ ఇళ్ల స్థలాలు,ఇళ్ల నిర్మాణం పూర్తిస్థాయిలో చేయలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఇళ్ల స్థలాల పెంపు హామీని తక్షణం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్,సమితి సభ్యులు లక్క పాము చిట్టిబాబు, ఉప్పులూరి రవి, జిజ్జువరపు సురేంద్ర,మూర్తి,లీలా కుమారి,సత్యవతి,అమల, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సిందే: కోనాల

విశాలాంధ్ర -భీమవరం: పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని కూటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని, లబ్దిదారులకు తక్కువ ధరకే ఐరన్, సిమెంట్, ఇసుక సరఫరా చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలపై కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం కొత్తపూసలమర్రు పేదలు గూట్లపాడు సచివాలయం వద్ద ధర్నా చేపట్టి నివేశనా స్థలాలకై సచివాలయ కార్యదర్శి సీహెచ్ రమాలీలకు దరఖాస్తులు సమర్పించారు. కోనాల భీమారావు మాట్లాడుతూ వైసీపీ పాలనలో పేదలకు పట్టణ ప్రాంతాల్లో సెంటు, గ్రామీణ ప్రాంతాల్లో సెంటున్నర ఇచ్చిన చాలీచాలని ఇంటి స్థలాలు స్థానే తాము పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇళ్ళ స్థలాలు ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన ఇచ్చిన హామీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అలాగే ఇళ్లు లేని నిరుపేదలకు 3 సెంట్లు ఇళ్ళ స్థలాలు మంజూరు చేసి గృహాలు నిర్మించి ఇవ్వాలని భీమారావు కోరారు. ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేయాలన్నారు. గత ప్రభుత్వం అనువుగాని చోట స్థలాలు కేటాయించి చేతులు దులుపుకుందని, , వాటి స్థానే అనుకూలంగా ఉన్న ప్రాంతాల్లో స్థలాలు ఇవ్వాలని భీమారావు డిమాండ్ చేశారు. కొత్త పూసలమర్రు గ్రామంలో జగన్ హయాంలో సుమారు 90 మందకి ఇళ్ల పట్టాలిచ్చారని పొజిషన్ చూపించలేదని కోనాల విమర్శించారు. కొత్తపూసలమర్రు గ్రామంలో తొంబై మంది పేదలకు లోతట్టు ప్రాంతాల్లో పట్టాలిచ్చి వాటి పూడికకు లబ్దిదారుల నుంచి పదిహేను వేల రూపాయలు వసూలు చేశారని ఇప్పటికీ వారికి స్థలాలు చూపలేదని ఆయన విమర్శించారు. కార్యక్రమంలో సీపీఐ రూరల్ మండల కార్యదర్శి ఎం.సీతారాంప్రసాద్, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి,సీపీఐ జిల్లా సమితి సభ్యులు తిరుమాని కామేశ్వరరావు, సీపీఐ నాయకులు టి.శ్రీరాములు,తిరుమాని శ్రీను,మోకా సావిత్రి,బసవాని వెంకటేశ్వరరావు కనకదుర్గ తదితరులు ధర్నాకు నాయకత్వం వహించారు.

సచివాలయం వద్ద మహిళలు ఆందోళన

విశాలాంధ్ర- పెంటపాడు : 523 మంది లబ్ధిదారులతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి తక్షణమే ఇళ్ల స్థలాలు చూపించాలని బీకేయంయు జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణరావు పేర్కొన్నారు. సీపీఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక రాష్ట్ర సంఘం పిలుపుమేరకు జిల్లా బి కే ఎం యు ఆధ్వర్యంలో పెంటపాడు గ్రామ సచివాలయంను మహిళలు పెద్ద ఎత్తున ముట్టడి చేసి వెంటనే ఇళ్ల స్థలాలను కేటాయించాలని సోమవారం భారీ ధర్నాను నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి గోడె బాలకృష్ణకు 350 కి పైగా దరఖాస్తులను అందజేశారు. కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ పెంటపాడు గ్రామ ప్రజలకు గత వైసిపి ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఇళ్ల స్థలాలు కేటాయిం చినప్పటికీ, పెంటపాడు గ్రామంలో 1000 మంది అర్హులు ఉన్నప్పటికీ,523 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి,వారిని నివాస ప్రాంతానికి సుమారు 20 కిలోమీటర్ల దూరం జగన్నాధపురం గ్రామంలో ఇళ్ల స్థలాలు ఇచ్చినట్లుగా, ప్రభుత్వ ప్రచార కార్యక్రమాలు నిర్వహించి ప్లాట్ నెంబర్లు చూపిం చారు. కానీ ఇప్పటికి కూడా స్థలాలను కేటాయించలేదని లబ్ధిదారులు మండిపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ఈ విషయంపై చొరవ తీసుకొని పెంటపాడుకు ఆనుకొని ఉన్న పరిసర ప్రాంతాలలో లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాల న్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు 3 సెంట్లు భూమి కేటాయించి,ఇంటి నిర్మాణం కొరకు రూ.ఐదు లక్షలు తక్షణమే అందించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు బండారు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా తమ సొంత ఇంటి కల కోసం ఎదురుచూస్తున్న పెంటపాడు ప్రజలకు కూటమి ప్రభుత్వం న్యాయం చేయాల న్నారు. ఈ కూటమి ప్రభుత్వం త్వరితగతిన ఇళ్ల స్థలాలు కేటాయిం చాలని, స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ఈ విషయంపై స్పందించి తక్షణమే తమకు న్యాయం చేయాలన్నారు. మండలంలో బిల్లగుంట, తదితర గ్రామాల్లో సచివాలయంలో స్థలాలు కొరకు దరఖాస్తులు ఇవ్వడం జరిగింది. కే లక్ష్మణరావు, ఏం రాజేష్, దిద్దే నాగేశ్వరావు, కొనతల నాగరాజు, నెమ్మది దుర్గ, పప్పల కుమారి, కోక దుర్గ, చుక్కల మాధవి, రెడ్డి జ్యోతి , ఎం సత్యలక్ష్మి, టి అమ్ములు, ముళ్ల సీత, కిలపర్తి ధనలక్ష్మి, బంకూర్ లక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.

అర్హులైన ప్రజలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర -ఉండి : అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సభ్యులు సన్నపాల శ్రీను, మండల కార్యదర్శి తమ్మరాని శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ఉండి, మహాదేవపట్నం, అ ర్త మూరు, గ్రామాలలో ఆయా సచివాలయ కార్యాలయం వద్ద ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ మహా ధర్నా సోమవారం నిర్వహించారు. ఆయా సచివాలయ సిబ్బందికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ పూర్తి చేసిన దరఖాస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సభ్యులు సన్నపాల శ్రీనివాస్, కోన గొల్లయ్య, సంఘ మండల కార్యదర్శి తమ్మ రని శ్రీనివాస్, ఏఐ టీ యూసీ మండల కార్య దర్శి పత్తివాడ గణపతి, శాఖ కార్య దర్శి వీరన్న పల్లి పెద్దులు, గంట బుజ్జమ్మ వీరన్న పల్లి మనీ, మర్రి మేరీ, పాల్గొ న్నారు.

మార్కుల లిస్టులు, డ్రైవింగ్ లైసెన్స్ పోయినవి

వాకల చందు, S/o. వాకల వెంకన్నబాబు, డోర్ నెం.2-67, అంబేద్కర్ బొమ్మ దగ్గర, చింతలకోటిగరువు, వీరవాసరం మండలం 534245, పశ్చిమగోదావరి జిల్లా. నా యొక్క ఒరిజినల్ పదవ తరగతి (1610117841), ఇంటర్ (1804213185) మార్కుల లిస్టులు, డ్రైవింగ్ లైసెన్స్ నెం: (AP13720190036794) ది.15-11-2024వ తేదీన జిరాక్స్ తీయు నిమిత్తం ఒక పాలిథిన్ కవరులో పెట్టుకుని మా ఇంటివద్ద నుండి వీరవానరం జిరాక్స్ సెంటరుకు వెళ్ళుచుండగా మార్గమధ్యలో సదరు నా యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్లు పెట్టిన పాలిథిన్ కవరు జారిపడిపోయినది. ఎంతవెదికిననూ దొరకలేదు. కావున ఎవరికైననూ దొరికిన ఎడల పైన తెలిపిన చిరునామాకు అందజేయగలరు. లేక మా **ఫోన్ నెంబర్ 8500920879**కి తెలుపగలరు.

క్యూ కట్టిన ప్రజలు (1వ పేజీ తరువాయి)

మంచి స్పందన వచ్చిందని ఇళ్ల స్థలాలు పేద ప్రజలకు ఇచ్చేవరకు సీపీఐ దశల వారి పోరాటం నిర్వహిస్తుందని సీపీఐ తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పిలుపునిచ్చారు . సోమవారం రాజమండ్రి ఆయా వార్డుల్లో ఉదయం 10 గంటలకే నగర ప్రజలు దరఖాస్తులు చేత పట్టుకుని సచివాలయాల ముందు క్యూలోనుంచున్నారు. రాజమండ్రిలో కొన్ని సచివాలయాలు ప్రజలను చూసి తలాలు వేసుకుని సర్వే ఉందని బయటికి వెళ్లిపోయారు కొన్ని సచివాలయాల కార్యదర్శులు మాకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాచారం రాలేదని మేము తీసుకోమని బిస్మించుకుని కూర్చున్నారు దీంతో సిపిఐ నాయకులు ఆయా వార్డులకు వెళ్లి వారితో వాగ్వాదం చేసుకొని చివరకు అర్జీలు వారికి ఇవ్వడం జరిగింది. సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ వివిధ గ్రామాల నుండి పనులు నిమిత్తం పట్టణాల్లో నివసిస్తున్న చాలామంది నిరుపేదలకు ఇప్పటికీ సొంత నివాసం లేక మానసికంగా ఆవేదన చెందుతున్నారని సీపీఐ నేత రామకృష్ణ ఇచ్చిన సువర్ణ అవకాశాన్ని రాజమండ్రి ప్రజలు పెద్ద ఎత్తున సచివాలయాలకు వచ్చారని ఆయన చెప్పారు. ఆయా సచివాలయాల కార్యదర్శిలు ఈ దరఖాస్తులను ఆయా కంప్యూటర్లో ఆన్‌లైన్‌చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలని, డిసెంబరు మొదటి వారంలాగా సర్వే చేసి వారందరికీ ఇళ్ల పట్టాలు చేతిలో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే డిసెంబరు రెండో వారం నుంచి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ పెద్ద ఎత్తున పోరా టం చేస్తుందని మధు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజమండ్రి జట్ల లేబర్ యూనియన్ అధ్యక్షులు కే రాంబాబు, సిపిఐ నగర కార్యదర్శి వి కొండలరావు,చ జట్ల లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పార్టీ నగర సహాయ కార్యదర్శి సప్ప రమణ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్ పార్టీ నగర కార్యవర్గ సభ్యులు ఎస్ నౌరుజీ, సిపిని రమణమ్మ టీ నాగేశ్వరరావు మహిళా సమైక్య జిల్లా కన్వీనర్ లావణ్య పార్టీ ఆయా వార్డు నాయకులు టీకి రామరాజు 86 వ వార్డు కొండావతి 37 వ వార్డు సౌభాగ్య జట్ల సంగం అధికార పార్టీ సభ్యులు వై బాలకృష్ణ కె దుర్గా ప్రసాదు పి దేవుడు బాబు పాల్గొన్నారు

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర.

సిఐఎన్ సం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం -2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు-2002 నిబంధన 9తో చదివే సెక్షన్ 13(12) కింద అతనికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించి వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు ఈ కింద పేర్కొన్న రుణగ్రహీతలకు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా సంబంధిత నోటీసులో పేర్కొన్న బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా ఈ కింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పైన పేర్కొన్న చట్ట నిబంధనల్లో నిబంధనల 9తో చదివే సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు ఈ కింద వివరించిన షెడ్యూల్ ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని,ఈ ఆస్తితో ఏ ఒప్పందాలైనా ఈ కింద పేర్కొన్న మొత్తం బకాయి మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైనవాటి కొరకు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ బ్రాంచ్ చార్జికి లోబడి వుందునని ప్రత్యేకించి రుణగ్రహీత , హామీదారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

వ. నం	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎక్కౌంట్ నం.	డిమాండ్ నోటీసు తేదీ మొత్తం బకాయి	ఆస్తి యొక్క వివరాలు	స్వాధీనత రకం & తేదీ
1	మార్ని మనోహర్ సాయి, కొల్లి రుక్మిణి, మార్ని వెంకట్ LP0000000151388	30-జులై-24 29- జులై-24 నాటికి రూ.2143648	ఆంధ్రప్రదేశ్-534475, ఏలూరు, పెదవేగి, విజయరాయి, ఏలూరు జిల్లా, పెదవేగి మండలం, అసెస్‌మెంట్ నం.195, గార్లమడుగు గ్రామ పంచాయతీ, డోర్ నం.1-195, పెదవేగి శివారు, గార్లమడుగు యొక్క ఆర్.ఎస్.నం. 121/3. 193.6 చదరపు గజాల విస్తీర్ణం.	లాంఛనప్రాయ స్వాధీనత స్వాధీనత తేదీ: 15-నవంబరు-2024

తేదీ: 19.11.2024
ప్రదేశము: ఏలూరు

అధీకృత అధికారి
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

స్వచ్ఛందంగా కాల్వ మరమ్మతు

విశాలాంధ్ర-లింగపాలెం: పాల వాగు కాలువ మరమ్మత్తు పనులను ధర్మాజీగూడెంకు చెందిన తెలుగుదేశం పార్టీ రైతు సంఘం నాయకుడు మొరంపూడి ప్రసాద్ స్వచ్ఛందంగా చేయిస్తున్నారు. తమ్ములేరు కాలువ నుంచి ధర్మాజీగూడెం మల్లసముద్రం చెరువుకు వచ్చేఈ కాలువలో తూడు, నాసు మొక్కలు పెరిగి నీటి సరఫరాకు అడ్డంకిగా మారింది. దాదాపు 7 కిలోమీటర్ల పొడవు ఉన్న కాలువలోని నాసుమొక్కలు, గడ్డిని రెండు రోజుల నుంచి తొలగిస్తున్నారు. కాలువ మరమ్మత్తు చేయించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పరీక్ష కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర లింగపాలెం:నాగార్జున యూనివర్సిటీ పరిధిలో ధర్మాజీగూడెం ప్రతిభ కాలేజీలో నిర్వహించే డిస్టెన్స్ డిగ్రీ, పీజీ పరీక్షా కేంద్రాన్ని నాగార్జున యూనివర్సిటీ ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డి.రామచంద్రన్ తనిఖీ చేశారు. ఈ కేంద్రంలో అక్రమాలు జరుగుతున్నాయని పలువురు ఫిర్యాదు చేయడంతో ఈయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అయితే ఫిర్యాదులు చేసినట్టుగా ఎటువంటి పొరపాట్లు ఈ కేంద్రంలో జరగటం లేదని ఈయన తెలిపారు. పరీక్షలు సజావుగా సాగుతున్నాయని, నిబంధనలకు లోబడి పరీక్షల్లో నిర్వహిస్తున్నారని అన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారం

విశాలాంధ్ర- నూజివీడుటౌన్: గ్రంథాలయాలు విద్యార్థులకు విజ్ఞాన భాండాగారాలని గొల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయిని జల్లు లక్ష్మీ అన్నారు. 57వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక శాఖ గ్రంథాలయంలో వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాల వల్ల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. పోటీలకు తెలుగు, హిందీ ఉపాధ్యాయులు మోహన్‌రావు, మల్లేశ్వరి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీంద్ర సాకా రవి గ్రంథాలయ శాఖ అధికారి డొక్కు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గ్రంథాలయ సేవలు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర- పాలకోడేరు : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పాలకోడేరు మండలం గొల్లలకోడేరు శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి జి. బాలరాజు ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్రాంతి వ్యాయామ ఉపాధ్యాయుడు పి. సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ గొల్లలకోడేరు లాంటి చిన్న గ్రామంలో గ్రంథాలయం ఉండడం ఈ గ్రామ ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకి ఒక గంట గ్రంథాలయానికి కేటాయించి వార్తా పత్రికలు, స్టడీ మెటీరియల్ , పుస్తకాలు చదవడంతో లోకజ్ఞానం వస్తుందన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

పేదలకు ఇంటి స్థలం మంజూరు చేయాలి

సీపీఐ, బీకేయంయూ డిమాండ్

విశాలాంధ్ర -ఏలూరు: ఇల్లు లేని పేదలకు గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు ఇట్టి స్థలం మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు) ఏలూరు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర సమితి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం(బి.కె యంయు) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం ఏలూరు రూరల్ మండలం చాటపర్రు గ్రామంలో ఇళ్ల స్థలం లేని పేదలచే సచివాలయ కార్యదర్శి శ్రీనివాస్ వర్మకు అర్జీలు సమర్పించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఏలూరు రూరల్ మండల సమితి ఆధ్వర్యంలో చాటపర్రు సచివాలయం వద్ద గ్రామీణ పేదలతో ధర్నా చేసి, ఇళ్ల స్థలాల కోసం గ్రామ కార్యదర్శికి అర్జీలు అందజేశారు.ఈ సందర్భంగా బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇళ్ల స్థలాలు లేని పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు ఇంటి స్థలంతో పాటు రూ.4 లక్షలు ఇంటి నిర్మాణానికి ఇస్తామని హామీ ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం లేని ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలం ఇచ్చి రూ.4 లక్షలకు బదులుగా రూ.5లక్షలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని ఇసుక సిమెంటు ఇటుక ఐరన్ కంకర ఉచితంగా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పొట్లేలు పెంటయ్య మాట్లాడారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బుగ్గల ప్రభాకర్, మండల సమితి నాయకులు అరిగెల యోహాను, కోరాడ నాగేశ్వరావు, బి.రాజు,బి.ఏసురత్నం, రాము,ఇళ్ల స్థలాల దరఖాస్తుదారులు మహిళలు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీ నెరవేర్చాలి : సీపీఐ

విశాలాంధ్ర - తణుకు : ఇళ్ల పట్టాలకు సంబంధించి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ నెరవేర్చాలని సిపిఐ పార్టీ తణుకు పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు డిమాండ్ చేశారు. సిపిఐ , ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఇంటి స్థలం లేని వారికి స్థలం కేటాయించాలని ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఆర్థిక సహాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తణుకు పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక సచివాలయాల వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 2 వ వార్డు సచివాలయం సెక్రటరీ దేవరకొండ రాజ్ కుమార్ కు వినతి పత్రం అందించి నాగరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ సమితి నాయకులు పులపర్తి సత్యనారాయణ, బొద్దాని మురళీకృష్ణ, బండి సత్యనారాయణ, పుట్టా అమ్మిరాజు, దేగల హనుమంతరావు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి : సీపీఐ

విశాలాంధ్ర -భీమవరం: అర్హులయిన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు డిమాండ్ చేశారు. కూటమి సర్కారు ఇళ్ల స్థలాలపై ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మార్కెట్ సచివాలయం వద్ద సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో బందరుపుంత, నెహ్రూ కాలని వాసులు ఆందోళన నిర్వహించి దరఖాస్తులను సచివాలయం కార్యదర్శి సత్యనారాయణ కు అందచేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏలేటి ఆనంద్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎం.లక్ష్మిపతి, పార్వతి, దేవి, అప్పాయమ్మ, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-టి నరసాపురం: పేదలకు ఇంటి స్థలం ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు)ఏలూరు జిల్లా కార్యదర్శి కుంచె వసంత రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .టి నరసాపురం గ్రామ సచివాలయం వద్ద ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాజ్ కుమార్ కు ఇళ్ళ పట్టాల కోసం లబ్ధిదారులతో కలిసి సోమవారం అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టి నరసాపురం మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి తాడిగడప జయరాజు, పులి సత్యం,ముప్ప బజారు, వేముల ప్రభావతి,బొడ్డపాటి భవాని తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి

విశాలాంధ్ర ద్వారకాతిరుమల: ఇల్లు లేని నిరుపేదలకు గ్రామీణ ప్రాంతాలలో 3 సెట్లు, పట్టణ ప్రాంతాలలో 2 రెండు సెంట్లు ఇంటి స్థలం మంజూరు చేసి, గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి గోలిమే బాల యేసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం మండలంలోని సిహెచ్ పోతే పెల్లి సచివాలయ అధికారులకు ఇంటి స్థలాలు కోరుతూ లబ్ధిదారులతో కలిసి సచివాలయ కార్యదర్శి సిహెచ్ పెద్దిరాజుకు అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, బి కే ఎం యు నాయకులు బాలరాజు, మంగమూరు జ్ఞానేష్, కాటూరి ఇజ్రాయిల్, డొక్కా నాగరాజు, గంజి పెద్దిరాజు,వి. ప్రసాద్ పాల్గొన్నారు.

పేదలకు స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర -భీమవరం: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లులేని పేదలకు మూడు సెంట్ల స్థలం ఇవ్వాలని పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్ల స్థలం ఇవ్వాలని కోరుతూ సిపిఐ రూరల్ మండల సమితి ఆధ్వర్యంలో నాగిడిపాలెం సచివాలయ కార్యదర్శి బి.ప్రకాష్ బాబుకు, వినతి పత్రం, పేదలు దరఖాస్తులను అందచేశారు.ఈ కార్యక్రమంలో రూరల్ మండల కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్ నాగిడినాగరాజు, వాటాల ధర్మరాజు, తిరుమాని శ్రీరాములు, నాగిడి సత్యనారాయణ, నాగిడి వెంకటేశ్వర్లు, గంగాభవాన్ని, నాగిడి గోవిందు, నాగిడి నరసింహస్వామి, తిరుమనీ శ్రీరాములు,

నర్సరీలపై దృష్టి పెట్టండి

విశాలాంధ్ర- నూజివీడు : ప్రైవేట్ నర్సరీల నుంచి కూరగాయలు, ఇతర రకాల మొక్కలను కొనుగోలు చేస్తున్న నారులో నాణ్యత లేకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, నకిలీ విత్తనాలతో నారును మించి రైతులను మోసగిస్తున్న నర్సరీలపై చర్యలు తీసుకోవాలంటూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు నిమ్మగడ్డ నరసింహ నూజివీడు ఆర్డీవో ఎం. వాణి కి ఫిర్యాదు చేశారు. సోమవారం నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవోను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ నూజివీడు ప్రాంతంలో అనుమతులు లేని అనేక నర్సరీలు పలు రకాల కూరగాయ ఇతర నారులను పెంచి రైతులకు అమ్మకాలు సాగిస్తున్నారని అయితే నర్సరీలో పెంచి నాణ్యతపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదులు ఇచ్చినప్పటికీ కొనుగోలుకు సంబంధించి సరైన రుజువులు లేకపోవడంతో వారు కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేని పరిస్థితి నెలకొంటుందని ఆయన పేర్కొన్నారు. నర్సరీలకు సంబంధించిన అనుమతులు, నారు నాణ్యత, రైతులకు బిల్లులు ఇచ్చే విషయంపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా ఆర్డీవోను కోరారు.

బాల్యవివాహాలు అరికట్టాలి

విశాలాంధ్ర, ముదినేపల్లి: సమాజంలో బాల్య వివాహాలు జరగకుండా స్థానికులు చూడాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ రూన్సీ అన్నారు. మండలంలోని పెదగొన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దేవపూడి యూపీ స్కూల్లో బాల్యవివాహాల వల్ల అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఆడ పిల్లలకు బాల్య దశలో వివాహాలు జరిపిస్తే కాన్పులో సమస్యలు, పుట్టిన శిశువు తక్కువ బరువు ఆరోగ్యంగా ఉండరన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిపిస్తే 1098 లేదా 181 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నేతల వెంకటరత్నం, అంగనవాడి టీచర్ విజయలక్ష్మి, సచివాలయ పోలీస్, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

రామ్మూర్తి నాయుడు మృతి కి సంతాపం

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోదరుడు మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మరణంపై తాడేపల్లిగూడెం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ పార్టీ కార్యాలయం నందు రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పట్నాల రాంపండు, పద్మనాభుని మురళి, పసుమర్తి రామ లక్ష్మణ్,ఎస్ కే బాజీ, ఆకాశపు స్వామి, సబ్బినీసు కృష్ణమోహన్, పీతల సత్యనారాయణ, ముప్పిడి రమేష్, ఎరుబండి సతీష్,దాట్ల జగన్నాథరాజు,పసలపూడి రాంబాబు,చెప్పుల వాసు, ఈదుపల్లి వాసు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి

విశాలాంధ్ర తాడేపల్లిగూడెం: సిపిఐ,బి.కె. ఎం.యు రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం స్థానిక 2,3 వ వార్డ్ సచివాలయాలు వద్ద ధర్నా నిర్వహించారు. సిపిఐ ఆధ్వర్యంలో సచివా లయం అధికారికి వినతి పత్రం యిచ్చారు.ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో యిచ్చిన హామీలను నెరవేర్చాలని, పట్టణంలో 2, సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు స్థలం ఇస్తామన్న హామీలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డాది మేరీ, నాగలక్ష్మి , మాస బాబురావు తదితరులు పాల్గొన్నారు.

నగదు కోసం ప్రజలను పీడిస్తే ఉపేక్షించం : ఎంపీ

విశాలాంధ్ర టి.నరసాపురం: ఏలూరు పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలో అధికారులు ఎవరైనా డబ్బుల కోసం ప్రజలను పీడిస్తే ఉపేక్షించేది లేదని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హెచ్చరించారు. టి.నరసాపురంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం ఎంపీ మహేష్ కుమార్ ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యకర్తలు, నాయకుల ఆత్మీయ సమావేశంలో ఎంపీ మహేష్ కుమార్ ప్రసంగించారు. అధికారులు ఇష్టం వచ్చినట్లు పనిచేస్తే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యకర్తలు ఎవరైనా నాయకులు, అధికారులకు ఒక్క రూపాయి ఇవ్వకుండా పని చేయించుకోవాలని ఎంపీ సూచించారు. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని కలిసి నిర్వాసితుల సమస్యలు వివరిస్తానని పేర్కొన్నారు. పోలవరం నియోజకవర్గం పరిధిలోని రహదారులను అభివృద్ధి చేయడానికి తనకు కొంత సమయం ఇవ్వాలని,వచ్చే ఏడాది నాటికి రహదారులన్ని నూతన శోభ సంతరించుకుంటాయని ఎంపీ తెలిపారు. జీలుగుమిల్లి ప్రాంతంలో ఆయుధ కర్మాగారం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే స్థానికులకు 3 వేల ఉద్యోగాలు, ఇతర ప్రాంతాల వారికి మరో రెండు వేల మందికి ఉద్యోగాలు వచ్చే వీలుందని ఎంపీ తెలిపారు. పోలవరం నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతేనే ఈ ప్రాంతంలోని ప్రజలు, యువత జీవన విధానం మారుతుందని ఎంపీ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టును కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారని, రూ. 2 వేల కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్టు వెళ్లిపోతే పోలవరం నియోజవర్గంలో అభివృద్ధి కుంటుపడుతుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు. స్థానిక నాయకులు రామకృష్ణ గౌడ్, చలపతి, శ్రీరామ్ మూర్తి, సూర్యనారాయణ, వెంకటేశ్వరరావు,నారాయణ, రామారావు, రాంబాబు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పోలీసులు బందోబస్తుతో ఆక్రమణల తొలగింపు

విశాలాంధ్ర - ఉంగుటూరు : ఉంగుటూరు మండలం నారాయణపురం వద్ద గణపవరం రహదారిలో ఆర్ అండ్ బి రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను రెవెన్యూ, పోలీసు శాఖ, మండల పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం జెసిబి లతో తొలగించారు. ముందుగా అధికారులు చెప్పినట్లుగా కొందరు ఆక్రమణదారులు స్వచ్ఛందంగా తొలగించుకున్నారు. మిగిలి ఉన్న ఆక్రమణలను జెసిబిలతో భారీ పోలీసు బందోబస్తుల మధ్య తొలగించారు. ఉదయం నుంచి కొనసాగిన ఆక్రమణలు తొలగింపు కార్యక్రమం సాయంత్రం వరకు కొనసాగుతున్నది. అక్రమ కట్టడాలను తొలగించిన వాటిని ట్రాక్టర్ల పై లోడ్ చేసి ఊరికి దూరంగా తరలించారు. ఉంగుటూరు తహసీల్దార్ వై పూర్ణచంద్ర ప్రసాద్, ఎంపీడీవో గంజి రాజ్ మనోజ్ ఆధ్వర్యంలో ఆక్రమణ కట్టడాలను దగ్గర ఉండి తొలగించారు. నిడమర్రు సీఐ సుభాష్ ,చేబ్రోలు నిడమర్రు, గణపవరం ఎస్సైలు, పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అక్రమ తొలగింపు కార్యక్రమనకు ఆక్రమణదారులు కూడా సహకరించడంతో ప్రశాంతంగా ఆక్రమణల తొలగింపు కార్యక్రమం జరిగింది. నారాయణపురం వంతెన వద్ద పోలీసుల బందోబస్తుల మధ్య భారీ కేడులు అడ్డంపెట్టి రాకపోకలను నిలుపుదల చేశారు . గణపవరం, భీమవరం వెళ్లే వాహనాలు, ఆర్టీసీ బస్సులను ఉంగుటూరు గ్రామంలో నుంచి రాకపోకలు జరిగాయి. ద్విచక్ర వాహనాలు రాకపోకలను నారాయణపురం కాలువ గట్టు నుంచి చేబ్రోలు పోలీస్ స్టేషన్ మీదుగా రాకపోకలు సాగాయి. ఎవరికి ఏ విధమైన ఇబ్బందులు లేకుండా అధికారులు, పోలీసులు ముందుగా నిర్ణయించిన రూటు ప్రకారం వాహనాలు, ద్విచక్ర భవనాలు రాకపోకలు కొనసాగాయి. ఉంగుటూరు వంతెన ఇరుగ్గా ఉండటం, ఈనికి తోడు సోమవారం వారపు సంత కావడంతో అడుగడుగున ట్రాఫిక్ జామ్ జరిగింది. అయితే చేబ్రోలు పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో పోలీసులు ట్రాఫిక్ జామును క్రమబద్ధకరించారు. ఆక్రమణలు తొలగింపులో అధికారులు సక్సెస్ కావడమే కాకుండా, ప్రశాంతంగా జరగడం, ప్రజలు, ఆక్రమణదారులు పూర్తిగా సహకరించడంతో ఆక్రమణల తొలగింపు కార్యక్రమం జరిగింది.

టీడీపీ సభ్యత్వం నమోదు చేయాలి : పితాని

విశాలాంధ్ర - పెనుమంట్ర: తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ బూత్ క్లస్టర్ ఇంచార్జీలు దిశ నిర్దేశం చేశారు. సోమవారం పెనుమంట్ర మండలం మార్టేరులో శ్రీ వేణుగోపాల స్వామి ఆడిటోరియంలో ఆచంట నియోజకవర్గ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ తెలుగుదేశం సభ్యత్వ నమోదులో నరసాపురం పార్లమెంట్ నియోజకవ్గంలో రెండవ స్థానం, రాష్ట్రంలో 17వ స్థానంలో సభ్యత్వ నమోదు చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మరింత సమయం ఉన్న కారణంగా సభ్యత్వ నమోదు మరింత వేగవంతం చేయాలని కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల నమోదులో నియోజవర్గానికి ఇచ్చిన టార్గెట్ ను అధిగమించడం జరిగిందని అయితే మనతోపాటు ఉన్న మిత్రపక్షాలు బిజెపి, జనసేన ఆశించినంత రీతిలో నమోదు కార్యక్రమంలో భాగస్వాములు కాలేదని గుర్తు చేశారు. అయినప్పటికీ కూటమి జనసేన, బీజేపీ, టీడీపీ పార్టీలను కలుపుకునే ముందుకు వెళతామని అన్నారు. నీటి వినియోగదారుల సంఘాలకు జరిగే ఎన్నికలు విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఆచంట నియోజకవర్గం పరిశీల కులు రుద్రరాజు వెంకటరామరాజు, మండల పార్టీ అధ్య క్షులు తమనంపూడి శ్రీనివాసరెడ్డి, వెలిచేటి బాబు రాజేం ద్రప్రసాద్, కేతా మీరయ్య పిల్లి సత్తిరాజు, తమ్మినేడి ప్రసాద్, క్లస్టర్ ఇన్చార్జిలు చింతపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లూయిస్ డాగురే జయంతి

విశాలాంధ్ర-టి నరసాపురం: కెమెరా సృష్టి కర్త లూయిస్ డాగూరే జయంతి ఫొటో, వీడియో గ్రాఫర్ల యూనియన్ ఆధ్వర్యంలో సోమ వారం ఘనంగా నిర్వహించారు. ముందుగా దాగురే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బివిఎల్ స్వామి మాట్లాడుతూ ప్రపంచాన్ని కెమెరాలో బంధించే విధం కెమెరా అద్భుత సృష్టి అన్నారు. కెమెరా సృష్టి కర్త లూయిస్ డాగూరే నేటి ఫొటో గ్రాఫర్ లకు ఆదర్శమన్నారు. వైద్యులు హనుమంతరావు, యూనియన్ వైస్ ప్రెసిడెంట్ మహా రాజు, సెక్రటరీ చందు, యూనియన్ సభ్యులు లాల్ మహ్మద్, యాసీన్, రవి వర్మ, సునీల్, నాగేంద్ర పాల్గొన్నారు.

మామిడి, జీడి మామిడి తోటలకు పంట బీమా

విశాలాంధ్ర ఏలూరు: మామిడి,జీడి మామిడి తోటలకు సంబంధించి వాతావరణ ఆధారిత పంట భీమా సౌకర్యాన్ని రైతులు వినియోగించుకోవాలని జిల్లా ఉద్యాన అధికారి డా. యస్.రామ్మోహన్ తెలిపారు. ప్రతి ఏడాది మామిడికి ప్రతికూల వాతావరణ పరిస్థితుల వలన రైతులు ఎక్కువగా నష్టపోతున్నారని, రైతులను ఆదుకోవడం కోసం మొట్ట మొదటిసారిగా మామిడి పంటకు ప్రభుత్వం వాతావరణ ఆధారిత పంట బీమాను కల్పిస్తుందన్నారు. ఎకరానికి రూ. 45వేలు నష్టపరిహారం పొందవచ్చుని, ఇందుకు రైతులు ఈ-పంటలో కచ్చితంగా పంట నమోదు చేసుకొని ఉండాలన్నారు. మామిడి రైతులందరూ ఎకరానికి రూ. 2250 ప్రీమియం చెల్లించాలని, ఈ ఏడాది డిశంబరు 15 ప్రీమియం చెల్లించుటకు ఆఖరి తేది అన్నారు. ఈనెల 22 జీడిమామిడి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. పట్టాదారు పాసుపుస్తకం లేదా 1బీ పత్రం, ఆధార్ నకలు, బ్యాంకు ఖాతా పుస్తకం పంట నిర్ధారణ ధృవీకరణ పత్రం సమర్పించాలన్నారు.

అర్జీలు పరిష్కరించాలి

విశాలాంధ్ర -భీమవరం: మీకోసంలో వచ్చిన ఫిర్యాదులకు సంబంధిత శాఖల అధికారులు పూర్తిస్థాయిలో పరిష్కారం చూపాలని నిర్ణీత గడువులోపు అర్జీదారులకు సంతృప్తికరమైన వివరణను చూపాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. సోమవారం కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా 169 ఫిర్యాదులను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసిరెడ్డి, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, డ్వామా పిడి డాక్టర్ కె.సి హెచ్ అప్పారావులతో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మీకోసం లో వచ్చిన ఫిర్యాదులకు మరింత నాణ్యమైన పరిష్కారం చూపే విధంగా చర్యలు చేపట్టాలని, నిర్ణీత గడువు దాటితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో వయోవృద్ధుల ట్రిబ్యునల్ మెంబర్ మేళం దుర్గాప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ల వ్యాన్ బోల్తా..వ్యక్తి మృతి

విశాలాంధ్ర - కలిదిండి: గ్యాస్ సిలిండర్ ల వ్యాన్ బోల్తా పడి వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై వి. వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కలిదిండి పంచాయతీ పరిధిలోని 1వ వార్డులో నివాసం ఉంటున్న పోసిన శివ నాగరాజు (27) శివాని ఇండేన్ గ్యాస్ వ్యాన్ డ్రైవర్గా విధులు నిర్వహిస్తున్నాడు. సోమవారం గ్యాస్ కంపెనీ నుంచి వ్యాన్లో గ్యాస్ సిలిండర్లను లోడు చేసుకుని డోర్ డెలివరీ చేయుటకు వెళుతుండగా కలిదిండి మండలం అమరావతి పంచాయతీ పరిధిలో కొత్తురు పంట కాలువ వద్ద ప్రమాదవశాత్తు కాలువలో పడిపోయింది. అయ్యప్ప మాలలో ఉన్న శివ నాగరాజు సంఘటన స్థలం లోనే మృతి చెందినట్లు తండ్రి పోసిన ఏడుకొండలు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర రావు తెలిపారు. ఈ ఘటనలతో గ్యాస్ కంపెనీ నందు 1వ వార్డులో విషాదఛాయలు అలుముకున్నాయి.

రేపు సీపీఐ మండల జనరల్ బాడీ సమావేశం

విశాలాంధ్ర , కుక్కునూరు: రేపు అనగా ఈనెల 20వ తేదీ బుధవారం కుక్కునూరు మండలంలో జనరల్ బాడి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య హాజరుకానున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి కుక్కునూరు మండలంలో ప్రతి గ్రామ శాఖ నుంచి భారీ సంఖ్యలో సిపిఐ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత : కలెక్టర్

విశాలాంధ్ర ప్రతినిధిఏలూరు: ప్రజా ఫిర్యాదులు స్వీకరణ, పరిష్కారం కార్యక్రమంలో వచ్చే ప్రజా ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో అర్జీదారుల నుంచి 245 ధరఖాస్తులు స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, ఆర్డిఓ అచ్యుత అంబరీష్, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, డిప్యూటీ కలెక్టర్లు, కె. భాస్కరరావు, ఎం. ముక్కంటి లతో కలిసి ప్రజల నుండి పిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సెక్షన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్ష ఫీజు పొడిగింపు

విశాలాంధ్ర- భీమవరం టౌన్ : జిల్లాలోని అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, ఎయిడెడ్ పాఠశాలలో చదివే పదో తరగతి విద్యార్థులకు ఈ సంవత్సరం పబ్లిక్ పరీక్ష ఫీజు ఈనెల 26 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.వి.వి.ఎస్.ఎస్.ఎన్.బి.ఎల్. నారాయణ, సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చ్ ఏప్రిల్ నెలలో జరిగే టెన్త్ పబ్లిక్ పరీక్షకు, రెగ్యులర్, గతంలో ఉత్తీర్ణత పొంది, ఇప్పుడు హాజరు కాబోయే విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లించుటకు పొడిగించారన్నారు. అనంతరం అపరాధ రుసుముగా డిసెంబర్ 2న చివరి రోజుగా ప్రకటించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు పరీక్ష రుసుం,తమ పాఠశాలలో, ఆన్లైన్లో నమోదు చేయించుకోవాలని ఆయన తెలిపారు.

ఖైదీలకు ఉచిత న్యాయవాది ఏర్పాటు

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : జైలు జీవితం అనుభవించే ఖైదీలకు ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేసి వారి కేసులు వాదించే విధంగా న్యాయ సేవాధికారి సంస్థ చర్యలు తీసుకుందని కార్యదర్శి కే.రత్న ప్రసాద్ చెప్పారు. అలాగే ఖైదీల కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పథకాల పొందడంలో ఎటువంటి సమస్యలు ఎదురైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ సోమవారం ఏలూరులోని జిల్లా కారాగారాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో కారాగారం సూపరింటెండెంట్ సిహెచ్ఆర్వి.స్వామి, జైలర్ కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వేమగిరి క్వారీ, టిప్పర్, లారీ యూనియన్ అధ్యక్షుడిగా మణికృష్ణ

విశాలాంధ్ర - కడియం : కడియం మండలం, వేమ గిరి క్వారీ టిప్పర్ లారీ యూనియన్ అధ్యక్షులుగా చెల్లుబోయిన మణికృష్ణ (బాబి) ఏకగ్రీవంగా ఎంపిక య్యారు. ఉపాధ్యక్షులు కె రాజేష్, కార్యదర్శి ఎం సురేష్(నాని), కోశాధికారి ఎం మణి కంఠ, సహకోసాధికారి ఎన్ శ్రీనివాస్, సభ్యులుగా గుబ్బల శ్రీను, గంగుల శివ, ఎన్ పోసిబాబు, జి నాగు, చల్లా శ్రీనివాసు, సిహెచ్ శ్రీనివాస్, బి సతీష్, ఎం సతీష్, కే సతీష్, గౌరవ సభ్యులుగా వాసంశెట్టి బాలాజీ, నరాలశీను, తోట అప్పారావు, నరాల ఆంజనేయులు, జంగా వినోద్, బి వెంకటేష్ ఏకగ్రీవంగా ఎంపిక అయ్యారు. నూతన అధ్యక్షుడు బాబి ఇదే అసోసియేషన్‌కి ట్రెజరర్ గా సేవలందిస్తున్నారు. టిడిపి గ్రామ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పని చేస్తున్న బాబి యూనియన్ అధ్యక్షులుగా ఎంపిక కావడం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్, వెలుగుబంటి వెంకటాచలం, వెలుగుబంటి నాని, శివరామకృష్ణ, వాసంశెట్టి నాగబాబు, గుత్తుల ముత్యం, గుత్తుల శేషగిరి శుభాకాంక్షలు తెలిపారు.

కరాటేలోబంగారు పతకం

విశాలాంధ్ర-దేవరపల్లి: ఈనెల 17న విజయవాడలో స్పోర్ట్స్ కరాటేడో అసోసియేషన్ ఛాంపియన్‌షిప్ ప్రెసిడెంట్ కప్పు పోటీలు జరిగాయి. ఈ పోటీలలో దేవరపల్లికి చెందిన తీర్థ కాట బం గారు పతకం, కుమేతిలో సిల్వర్ పతకాలు సాధించినట్లు కరాటే శిక్షణ ఇచ్చిన జక్కం శెట్టి శ్రీనివాస్ తెలిపారు . హేమ కాటలో బ్రాంచ్ కుమ్మిలో సిల్వర్, కార్తీక్ కటలో సిల్వర్, గెలీలియో కాటలో సిల్వర్, కిరణ్ కుమార్ కాట లో బ్రాంచ్ పతకాలు సాధించినట్ట కరాటే మాస్టర్ శ్రీనివాస్ తెలిపారు

కిక్ బాక్సర్ దివ్యశ్రీకి ప్రోత్సాహక బహుమతి

విశాలాంధ్ర - కడియం : కిక్ బాక్సర్ దివ్య శ్రీ భారత దేశా నికి పథకం సాధించి, మరింత ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని కడియం మండలం కడి యపులంక గ్రామ సర్పంచ్ పాఠం శెట్టి రాంజీ, ఎపిజిఇవి జిల్లా కార్యదర్శి విల్సన్ పాల్, సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ అసోసియేషన్ కార్యదర్శి గాధ నాగేశ్వరరావు ఆకాంక్షించారు. బొమ్మూరు గిరిజన సంక్షేమ పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న కర్రి దివ్యశ్రీ కిక్ బాక్సింగ్ లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభను కనుపరచి, ఈ నెల 21 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు నేపాల్‌లో జరిగే అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైంది. ఈ పోటీలలో పాల్గొనేందుకు అరవైవేల రూపాయలు అవస రమైంది. బొమ్మూరు టిడ్కో గృహాలలో నివాసముంటున్న దివ్యశ్రీ కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ జిల్లా కార్యదర్శి సిహెచ్ విల్సన్ పాల్ దృష్టికి తీసుకొని రాగా ఆయన సానుకూలంగా స్పందించారు. కడియపులంక సర్పంచ్ పాఠంశెట్టి రాంజీ, సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ అసోసి యేషన్ కార్యదర్శి గాధ నాగేశ్వరరావు మిత్రబృందం, ఎపిజిఇవి జిల్లా కార్య దర్శి విల్సన్ పాల్ మిత్రబృందం, జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయ సిబ్బంది స్పందించి ఎపిజిఇవి జిల్లా కోశాధికారి వెంకటేశ్వరరావుకు అం దించగా, ఈ మొత్తమును కిక్ బాక్సర్ దివ్యశ్రీకి సర్పంచ్ రాంజీ అందించారు.

సూర్యనారాయణ రెడ్డికి సత్తి పరామర్శ

విశాలాంధ్ర - రంగంపేట : ఇటీవల అస్వస్థతకు గురై స్వామి వైద్యాలయం (రాజమహేంద్రవరం)లో చికిత్స పొందుతున్న పడాల సూర్య నారాయణ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పరామ ర్శించారు. కొంకుదురు గ్రామానికి చెందిన ప్రముఖ వైసిపి నాయకులు పడాల సూర్యనారాయణ రెడ్డి (బాబి)ని మాజీ ఎమ్మెల్యే సత్తి పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వైసిపి నేతలు ఉన్నారు.

నగరంలో రెండు పోలింగ్ కేంద్రాలు

- డిసెంబర్ 5వ తేది ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకూ పోలింగ్
- కలెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో రాజమహేంద్రవరం నగరంలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రశాంతి తెలియ చేశారు. సోమవారం మధ్యాహ్నం ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, అర్బన్ తహశీల్దార్ పి హెచ్‌జిఆర్ పాపారావుతో కలిసి కలెక్టరు 29 , 30 పోలింగ్ కేంద్రాలులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ, ఉమ్మడి పూర్వపు తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలోని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి డిసెంబర్ 5 వ తేదీ ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకూ పోలింగు నిర్వహించను న్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 20 పోలింగు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. డిసెంబరు 12వతేదీ వరకు ఎన్నికల కోడ్ అమ లులో ఉం టుందన్నారు. రాజమహేంద్రవరం అర్బన్ తహ శీల్దార్ కార్యాలయంలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తహసీ ల్దార్ కార్యాలయం తూర్పు వైపున ఉన్న పోలింగు కేంద్రం 29 లో 429 మంది ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 165 , మహిళలు 264 మంది ఉన్నారన్నారు.. పశ్చిమ వైపున ఉన్న పోలింగు కేం ద్రం 30లో 327 మంది ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 152, మహిళలు 175 మంది ఉన్నా రన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగిం చుకునేందుకు బ్యాలెట్ ద్వారా అవకాసం కల్పిం చడం జరుగుతున్నట్లు తెలిపారు. ఎన్నికల సిబ్బంది సూచనలను అనుసరించి ఓటు హక్కును విని యోగించుకోవాలని పేర్కొన్నారు. పోలింగు కేంద్రం వద్ద అన్ని మౌలిక వసతులు కల్పించామని అది కారులు, కలెక్టరు వివరించారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవా లని, విద్యుత్ సరఫరా విషయంలో ఎటువంటి ఆటంకం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

పీపీసీలలో ముందస్తు చర్యలు చేపట్టాలి

జేసీ చినరాయుడు

విశాలాంధ్ర - సీతానగరం: ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఏ విధమైన సమస్యలు తలెత్త కుండా ధాన్యం కొనుగోలు జరపాలని తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ చినరాయుడు అన్నారు. సోమవారం మండలంలో రాపాక గ్రామ పంచాయితీ పరిధిలోని రైతు సేవా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొను గోలు కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రారంభించిందని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు రైతులకు ఏ విధమైన అవాంతరాలు కలగుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఏ విధమైన ఇబ్బందులు తలెత్తిన మీ గ్రామాల్లో ఉన్న వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మండల వ్యవసాయ అధికారి సూర్య రమేష్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ ఎమ్ భారతి, వి ఏ ఏ చేతన్, రైతులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో లక్ష్యసాధన సొంతం

విశాలాంధ్ర - రాజానగరం : ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి లక్ష్యాలను ఎంచు కోవాలని, వాటిని ఆత్మవిశ్వాసంతో సొంతం చేసుకో వాలని గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం(జిజియు) రిజిస్ట్రార్ డాక్టర్ పిఎంఎంఎస్ శర్మ అన్నారు. మండ లంలోని జిజియు బీఎస్సీ వ్యవసాయ విభాగం ఆధ్వ ర్యంలో మొదటి బ్యాచ్ విద్యార్థులకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రిజిస్ట్రార్ మాట్లాడుతూ పాఠ్యాంశంలపై విద్యార్థులు దృష్టిసారించి వాటిపై పట్టు పెంచుకునేం దుకు ప్రయత్నించాలని సూచించారు. తరగతులు ప్రారంభం సందర్భంగా రెండు వారాలపాటు దీక్షా రంభ్ కార్యక్రమం జరుగుతుందని, వివిధ శాస్త్రవే త్తలు హాజరై పలు విషయాలపై ప్రసంగిస్తారన్నారు. జిజియు డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరావు మాట్లా డుతూ విద్యార్థులు తాము ఎంపిక చేసుకున్న కోర్సు లో మంచి ప్రతిభ కనబరచాలన్నారు. క్రమశిక్షణ పాటిస్తూ నిరంతరం తరగతులకు హాజరుకావాలని కోరారు. జిజియు డీన్ డాక్టర్ బి.శ్రీనివాసరాజా మాట్లాడుతూ ప్రణాళికా బద్ధంగా విద్యను అభ్యసిస్తే మంచి ఫలితాలు సాధించ వచ్చునని చెప్పారు. పోటీతత్వంతోనే విజయాలు సిద్ధిస్తాయని తెలి పారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి బివివి బల రాం భగత్, విద్యార్థులు, తల్లిదండ్రుల పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత మద్దిపాటి సత్యనారాయణ

విశాలాంధ్ర - గోపాల పురం : గుప్త దాన స్ఫూర్తి ప్రదాత తన తండ్రి మద్దిపాటి సత్యనారాయణ అని ఆయన కుమారుడు మద్దిపాటి గంగరాజు తెలిపారు. సోమవారం స్థానిక పెద్దగూడెం ఎస్ సి బి సి మైనారిటీ సామాజిక వర్గాలకు చెందిన బరియల్ గ్రౌండ్ ప్రాం తంలో 50వేల రూపాయలు ఖరీదు చేసే బోరు నిర్మా ణం ప్రార్థనలు చేసి చేపట్టారు. ఈ సందర్భంగా సీని యర్ తెదేపా నాయకుడు స్వర్గీయ మద్దిపాటి సత్య నారాయణ కుమా రుడు మద్దిపాటి గంగరాజు పాత్రికే యులతో మాట్లాడుతూ , ఇటీవల మృతి చెందిన తన తండ్రి జ్ఞాప కార్థం పెద్దగూడెంకు సంబంధించిన సుమారు 1500 కుటుంబాలకు ఆయా కుటుం బాలలో చనిపో యిన వారిని భూస్థాపన చేసి వారి వారి ఇళ్లకు వెళ్లి స్నానాలు ఆచరించవలసి వచ్చేదని, ఈ సమస్యకు నేడు పరిష్కారం చేపట్టాము అన్నారు. ఆయా సామాజిక వర్గాల సమస్యలు దృష్టిలో ఉంచుకొని నేడు మంచినీటి బోరు ఏర్పాటు చేశామన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంలో తన తండ్రి మద్దిపాటి సత్య నారాయణ గోపాలపురానికి సొసైటీని తీసుకువచ్చిన సందర్భంగా స్థానిక నాయకులు 79 లో సొసైటీ ప్రెసిడెంట్ నియమించామన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం పాస్టర్ దాసన్న, రెవరెండ్ బత్తిన ప్రవీణ్ కుమార్, పాస్టర్లు తానేటి రాజు, టీ గాబ్రియల్, కిరీటి భూషణం, మాజీ సర్పంచ్ తానేటి వీరరా ఘవులు, తెదేపా అనిశెట్టి త్రిమూర్తులు, ప్రకాశం, వారా ప్రకాష్ వీరరాఘవులు కిషోర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పనులకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవు

విశాలాంధ్ర - సీతానగరం : ప్రభుత్వ పనులకు ఆటంకాలు కలిగిస్తే చర్యలు తప్పవని తూర్పు గోదావరి జిల్లా జాయిం ట్ కలెక్టర్ చిన రాయుడు అన్నారు. మండ లంలో వంగలపూడి ఇసుక ర్యాంపులో సోమవారం జాయింట్ కలెక్టర్ చిన్న రాయుడు గత రెండు రోజులుగా ట్రాక్టర్ యజమానులు గిట్టుబాటు కావడం లేదు అంటూ నిరసన తెలుపుతూ ర్యాంపు రెండు రోజులుగా నిలిపివేసిన సంగతి తెలుసుకొని ర్యాంపును సందర్శించారు. దీనిలో భాగంగా ట్రాక్టర్ యజమానులతో చినరాయుడు మాట్లాడి వారి సమవ్యను అడిగి తెలుసుకున్నారు. అలాగే యజమా నులు తమ సమస్యలను జి సికి వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పనులకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ర్యాంపు నుండి రోజుకి వెయ్యి నుండి రెండు వేల మెట్రిక్ టన్నుల ఇసుక అవసరం అని అన్నారు. ట్రాక్టర్ యజమానులు ఇసుక ఏజెన్సీ వారికి తలెత్తిన సమస్యను సామరస్యంగా సర్పంచ్, జడ్పీటీసీ, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో సరి చేసుకో వాలని సూచించారు. అలాగే ఏజన్సీ వారు కూడా గ్రామ ప్రజలతో సఖ్యతగా ఉండాలని సూచించారు. ర్యాంపులో అధిక ధరలను వసులు చేస్తున్నారని రాత పూర్వక పిర్యాదులు వస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ రామ్ కుమార్, వి ఆర్ ఓ బాబురావు, ఏజెన్సీ నిర్వాహకులు బాబ్జీ, సర్పంచ్ అన్నపూర్ణ భాస్కరరావు, ట్రాక్టర్ యజమా నులు, డ్రైవర్లు, జట్టు కూలీలు పాల్గొన్నారు.

ట్రస్టు సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ) బూసి విద్యా ప్రసన్న ఆధ్వర్యంలో నడుపుతున్న ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్టు సేవలు అభినందనీయమని పినపళ్ల గ్రామస్తులు కొనియాడారు. స్థానిక సంగీత లక్ష్మీకాంతం కళ్యాణ మండపంలో సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ సంగీత సుభాష్, ఏఎంసీ మాజీ చైర్మన్ వక్కపట్ల లక్ష్మణరావు ప్రారంభించారు. ముందుగా గ్రామస్తులు విద్యా ప్రసన్న దంపతులకు పూల కుండీలు అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరంలోని డెల్టా హాస్పిటల్, శ్రీ రమా దంత వైద్యశాల, గౌతమి నేత్రాలయం వైద్యులు విచ్చేసి సుమారు 300 మంది రోగులకు ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఎంపీటీసీ పెదిరెడ్డి పట్టాభి, ఉప సర్పంచ్ రాణి శ్రీనివాస్, వంటిపల్లి సతీష్ కుమార్, ఉండమట్ల శ్రీనివాస్, ఇల్లూరి శ్రీనివాస్, ముప్పిడి వెర్రియ్య పాల్గొన్నారు.

అలసత్వం వహిస్తే చర్యలు : ఎంపీడీఓ

విశాలాంధ్ర - అల్లవరం : అల్లవరం ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీఓ కృష్ణ మోహన్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కృష్ణమోహన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బ్యాంకు ఖాతాలు లేని వారికి పోస్ట్ ఆఫీసులో ఖాతా తెరిపించి, ఇప్పటికే బ్యాంకు ఖాతాలు ఉన్నవారికి బ్యాంకుకు పంపి జాతీయ చెల్లింపుల కార్పొరేషన్‌కు లింక్ చేయించాలని పలు మార్లు చెప్పినా మండలంలో పురోగతి బాగా తక్కువుగా ఉన్నందున కార్యదర్శులు శ్రద్ధ వహించి వెల్ఫేర్ అసిస్టెంట్స్ ద్వారా ఈ పని త్వరగా పూర్తి చేయించాలని ఆదేశించారు. ఇటువంటి ముఖ్యమైన అంశాలలో అలసత్వం వహిస్తే ప్రజలు ప్రభుత్వ పథకాల ఫలాలు అందుకోవడానికి సాంకేతిక ఇబ్బందులు ఏర్పడితే పురోగతి చూపని వారిపై చర్యలు ఉంటాయన్నారు. ప్రజలు నష్ట పోయే పరిస్థితి రాకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, కార్యదర్శులు రాజ్ మోహన్, దుర్గా శ్రీను, శంకర్ ప్రసాద్, మృదుల, మళ్ళాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటిక ఆక్రమణలపై ఫిర్యాదు

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట శివారు పశువులమ్మ అమ్మవారి ఆలయం సమీపాన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన స్మశాన వాటికి ఆక్రమణలకు గురవుతుందని జిల్లా మానవహక్కుల సంఘం నాయకులు నూతలపాటి అప్పలకొండ, కుంచె నాని బాబు, జుత్తుక అప్పారావు సోమవారం సామర్లకోట మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్యకు ప్రజా పరిష్కరవేదిక కార్యక్రమంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అప్పలకొండ మాట్లాడుతూ ఎస్సీ సామాజిక వర్గానికి చెంది కోటపేట, సీతారామ కాలనీ, పెన్షన్ లైన్, కర్లమాలపల్లి, రెల్లిపేటకు చెంది ఎవరైనా మృతి చెందితే పశువుల్లమ్మ ఆలయం సమీపాన గల స్థలంలో ఖననం చేయడం జరుగుతుందన్నారు. నేడు సంబంధిత స్మశాన వాటిక త్రాగేసిన కొబ్బరి బొండాలు, పడగొట్టిన ఇళ్ల యొక్క రబ్బీస్‌ను స్మశాన వాటిక స్థలంలో వేయడం జరుగుతుందని, పలువురు గడ్డి వాములు వేసి ఆక్రమణలకు పాల్పడుతున్నారని, ఈ కారణంగా స్మశానం వాటికలో అంత్యక్రియలకు స్థలం లేక ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సంబంధిత ప్రాంతానికి చెందిన పలువురు పెద్దలు జిల్లా కలెక్టర్ దృష్టికి సైతం తీసుకువెళ్లిన అధికారులు స్పందించలేదని పేర్కొన్నారు. స్మశాన వాటిక ఆక్రమణ గురవు తున్న చర్యలు చేపట్టకపోవడం ఎస్సీలను అధికారుల తీరు చిన్న చూపు చూస్తు న్నట్టుగా ఉందన్నారు. సంబంధిత అధికారులు స్పందించి స్మశాన వాటిక ఆక్రమణలను తొలగించి, రక్షణగా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.

పంచాయతీ కార్యదర్శులతో సమావేశం



విశాలాంధ్ర - పెదపూడి : పెదపూడి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నరేంద్రరెడ్డి, ఈఓ ఆర్‌డిఎం ఎస్ఎన్ రెడ్డి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో సత్యనారాయణ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. సోమవారం పరిశుభ్రమైన, సురక్షితమైన త్రాగునీరు, ఇంటి పన్ను వ సూలు, సర్వే వేగవంతం చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. మండలంలో పారిశుద్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కార్యదర్శులకు ఈవో ఆర్‌డి సూచించారు. ఇంకా పలు ముఖ్య విషయాల పై సమావేశంలో చర్చించారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : కపిలేశ్వరపురం మండలం. ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతీ కుటుంబానికి ఇండ్ల స్థలాలు కేటాయించి, గృహ నిర్మాణానికి ఐదు లక్షలు ఆర్థిక సహకారం అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ అనుబంధ సంస్థ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. మండల కేంద్రం కపిలేశ్వరపురం గ్రామంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు కొప్పిశెట్టి అన్నవరం ఆధ్వర్యంలో మహిళలు ఇండ్ల స్థలాలు కొరకై ఎంపీడీవో రత్న కుమారికి, తహసీల్దార్ చిన్నారావుకి దరఖాస్తులు అందచేశారు. సిఎం చంద్రబాబు కోరిక మేరకు పెరిగే జనాభాకు అనుగుణంగా ప్రతీ కుటుంబానికి గృహ వసతి కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో కాలనీలు నివాసయోగ్యం కానిచోట ఇచ్చారని, చాలా మంది లబ్ధిదారులు గృహ నిర్మాణం చేపట్టలేదన్నారు. ఈ కార్యక్రమంలో లంకె కామేశ్వరరావు, చిట్టూరి నాగేంద్రప్రసాద్, గుత్తి నాగేశ్వరరావు, నామాల విష్ణు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారానికి సత్వరమే చొరవ చూపాలి

విశాలాంధ్ర - కాకినాడ : డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే సమస్యల అర్జీల పరిష్కారానికి సత్వరం చొరవ చూపాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన, నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి కమిషనర్ భావన హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు ఏడుగురు డయల్ యువర్ కమిషనర్ నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను అధికారులకు వివరించారు. భావన నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా విని.. పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కెటి సుధాకర్, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ కె మనోహర్, ఎంహెచ్ డాక్టర్ పృథ్వీచరణ్, మేనేజర్ శిరీష్, ఏడీహెచ్ సిరిల్, టీపీఆర్వో శైలజ, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డి వెంకట్రాజు, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య లో 'ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్'పై లెక్చర్

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీలో ఆదిత్య లెర్నింగ్ అకాడమీ (సెంటర్ ఫర్ టీచింగ్ అండ్ లెర్నింగ్) మరియు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో తాజా పరిశోధన ప్రవృత్తులు' అనే అంశం పై ఆన్లైన్ లెక్చర్ సిరీస్ విజయవంతంగా ముగిసింది అని యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ లెక్చర్ సిరీస్‌లో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌కు సంబంధించిన అనేక కొత్త పరిశోధనలు, సాంకేతికతలు వంటి అంశాలను రిసోర్స్ పర్సన్ డా వి శ్రీనివాస రావు, డా కె బాపయ్య నాయుడు మరియు డా ఎన్ రాం బాబు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మరియు ఇండస్ట్రీ ఎక్స్పర్ట్స్ పాల్గొనగా, ఈ సిరీస్ నవంబర్ 06 నుండి నవంబర్ 16, 2024 వరకు ప్రతిరోజు సాయంత్రం 6:00 నుంచి 8:00 మధ్య జరిగింది అని యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి తెలియజేశారు.

పెద్దల సభను రాజకీయ పునరావస కేంద్రాలుగా మార్చొద్దు

విశాలాంధ్ర - అమలాపురం : ఆంధ్రా యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల సంఘం (కోనసీమ శాఖ), వివిధ ప్రజాసంఘాల నేతల సమావేశం గడియారస్తంభంలో స్థానిక కోకాస్ వేదిక మందిరంలో జరిగింది. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల అంశం పై సుదీర్ఘంగా చర్చించింది. ఇంతవరకు శాసనమండలి సభ్యులుగా పనిచేసిన వారెవ్వరు వలన విద్యార్థులకు జరిగిన మేలు శూన్యం అని సమావేశం అభిప్రాయపడింది. ఈ ఎన్నికలకు సంబంధించి రాజకీయపార్టీలు అత్యుత్సాహంతో అభ్యర్థిని ప్రకటించడం పట్ల కూడా సమావేశం ఆక్షేపణ వ్యక్తం చేసింది. విద్యారంగానికి చెందని వ్యాపారస్తులకు, రాజకీయ నిరుద్యోగులకు విద్యార్థుల సమస్యలు గురుంచి ఏమి తెలుసని వక్తలు మాట్లాడారు. ఉభయ గోదావరి జిల్లాల్లో గల ప్రతీ అసెంబ్లీ నియోజక వర్గంలో ఆయా ఏయు పూర్వ విద్యార్థుల సంఘం శాఖల ప్రతినిధులతో ఇదే తరహా సమా వేశాలు నిర్వహిస్తామని నిర్వాహకులు స్పష్టం చేసారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయడంలో సుదీర్ఘ అనుభవం కల్గిన తమ శాఖ అధ్యక్షులు, సీనియర్ అధ్యాపకులు బందారు రామమోహన్ రావును రాబోయే ఎంఎల్సీ ఎన్నికల్లో తమందరి దరుపున అభ్యర్థిగా సమావేశం ప్రకటించింది.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని కపిలేశ్వరపురం శాఖా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవముల 5వ రోజు సోమవారం పాఠశాల విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ క్విజ్ పోటీలు నిర్వహించారు. కపిలేశ్వరపురం శాఖ గ్రంథాలయ గ్రంథాలయాధికారి శివకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో 50 మంది పాఠశాల విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు 20వ తేదీ బుధవారం గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సభ సందర్భంగా ప్రశంసా పత్రములు, బహుమతులు అందజేస్తామని తెలిపారు.

సత్తిబాబుకు అభినందనలు

విశాలాంధ్ర - ఆలమూరు : రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన కుడిపూడి సత్తిబాబును ఆలమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సీనియర్ టిడిపి నేత ఈదల సత్యనారాయణ చౌదరి (నల్ల బాబు) అభినందించారు. రాష్ట్ర శెట్టి బలిజ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన సత్తిబాబును సోమవారం రాజమహేంద్రవరంలోని ఆయన నివాసంలో నల్లబాబు కలిసి శుభాకాంక్షలు అందజేస్తూ భవిష్యత్తులో మరిన్ని పదవులను అధిష్టించాలన్నారు.

ఆంధ్ర రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్‌గా చింతపల్లి సతీష్ నియామకం

విశాలాంధ్ర - కొవ్వూరు : కొవ్వూరు మండలం ధర్మవరం గ్రామస్థులైన చింతపల్లి సతీష్ ను ఆంధ్ర రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించడం చాలా హర్షింపదగ్గ విషయమని కొవ్వూరు క్లస్టర్ ఇంచార్జ్ కళాధర్ చక్రవర్తి అన్నారు. స్థానిక కొవ్వూరు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన చింతపల్లి సతీష్ తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంగా ఉన్నపుడు కొవ్వూరు మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఆయన పార్టీకి చేస్తున్న సేవలకు గుర్తుగా ఆంధ్ర రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్గా నియమించారని, ఈ అవకాశం కల్పించిన కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు కి, కొవ్వూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెండ్యాల అచ్యుత రామయ్యకు, ద్వి సభ్య కమిటీ సభ్యులకు,నాయకులకు చింతపల్లి సతీష్కృతజ్ఞతలు తెలిపారు. సతీష్‌కు తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కందుల సురేంద్ర గారి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జులు పాలడుగుల శ్రీనివాస్ ఎళ్ల పూసరావు రజక సంఘ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ఎంపీ తంగెళ్ళ ఉదయ్‌కి ఘన స్వాగతం

విశాలాంధ్ర - రాజానగరం : కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అలియాస్ టీ టైమ్ ఉదయ్‌కి మండల కేంద్ర మైన రాజానగరంలో జనసేన నాయకులు ఘన స్వాగతం పలి కారు. కేంద్ర బొగ్గు, గనుల మంత్రిత్వ శాఖకు సలహా సంప్రదిం పుల కమిటీ సభ్యులుగా నియమింపబడిన తరువాత తొలిసారిగా మధురపూడి విమానాశ్రయం నుంచి కాకినాడకి రోడ్డు మార్గంలో ప్రయాణిస్తూ, మార్గ మధ్యలో స్థానిక నరేంద్రపురం కూడలి వద్ద శివాలయంలో స్వామివారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లిం చుకున్నారు. కార్యక్రమం లో ఎన్డీఏ కూటమి నాయకులు కామిశెట్టి విష్ణు, ముప్పిడి నాగేశ్వర రావు, కామిశెట్టి హిమశ్రీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జరిమానా

విశాలాంధ్ర - జగ్గంపేట : సర్కిల్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ ఇద్దరిని సోమవారం కోర్టులో హాజరు పరచగా ఇద్దరికి రూ.10 వేలు చొప్పున 20 వేలు జరిమానా 2 రోజుల జైలు శిక్ష విధించినట్లు సీఐ వైలర్‌కి శ్రీనివాస్ తెలిపారు. అలాగే పబ్లిక్ ప్లేస్‌లో త్రాగుతున్న 6 గురుకి ఒక్కొక్కరికి 600 రూపాయలు జరిమానా విధించినట్లు సీఐ చెప్పారు.

20కి పైగా వీఐ నెట్‌వర్క్

విశాలాంధ్ర - రాజమండ్రి: ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ లోని 20కి పైగా జిల్లాల్లో తమ నెట్‌వర్క్‌ను గణనీయంగా మెరుగు పరచినట్లు దిగ్గజ టెలికాం ఆపరేటర్ వీఐ ప్రకటించింది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, కాకినాడ, రాజమహేంద్రవరం, కర్నూలు, అనంతపురం, కడప, ఏలూరు, ఒంగోలు, నంద్యాల, ప్రొద్దుటూరు, భీమవరం, తెనాలి, మచిలీపట్నం, నరసరావుపేట, ఆదోని, తాడిపత్రి, హిందూపురం, గుంతకల్లు, గుడివాడ, ధర్మవరం, మేడ్చల్ మల్కాజ్‌గిరి, రంగారెడ్డి మొదలైన కీలక ప్రాంతాల్లో 3,450 కి పైగా సైట్లలో సమర్థమంతమైన 900 ఎం హెచ్ జెడ్ స్పెక్ట్రంను విజయవంతంగా వినియోగంలోకి తెచ్చిందని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఈ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడం వల్ల వీఐ వినియోగదారులు, ముఖ్యంగా పట్టణ ప్రాంతాలు అలాగే జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోని వారు, మెరుగైన ఇండోర్ నెట్‌వర్క్ అనుభవాన్ని పొందగలుగుతారన్నారు. దీనితో పాటు వీఐ గిగానెట్ నెట్‌వర్క్ ద్వారా యూజర్లకు వేగవంతమైన డేటా స్పీడ్‌ను అందించేలా ఈ రాష్ట్రాలవ్యాప్తంగా ఐదువేలకు పైగా సైట్లలో 2500 ఎం హెచ్ జెడ్ బ్యాండ్ లో నెట్‌వర్క్ సామర్థ్యాన్ని రెట్టింపు చేసుకునే దిశగా వీఐ తమ స్పెక్ట్రంను 10 ఎంహెచ్ జెడ్ నుంచి 20 ఎంహెచ్ జెడ్ కి పెంచుకుందన్నారు. నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేసుకోవడం, తమ వినియోగదారులకు వీఐ యొక్క అత్యుత్తమ నెట్‌వర్క్ అనుభూతిని అందించడం అనే వీఐ విస్తృత వ్యూహంలో భాగంగా ఈ విస్తరణ చేపట్టబడిందన్నారు.

పొలంలో విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని ముగ్గళ్ళ గ్రామానికి చెందిన మిరప శ్రీను వయస్సు 56సం పొలంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో సోమవారం మృతి చెందారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాం కుమార్ వివరాలు తెలుపుతూ అతని కుమారుడు ఇచ్చిన పిర్యాదు ప్రకారం సోమవారం ఉదయం 9 గంటలకు పొలానికి నీరు పెట్టడానికి వెళ్ళారని, అక్కడ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు మధ్యాహ్నం 3 గంటలకు తెలిసింది అని తెలిపారు. దీనిపై ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

26న దేశవ్యాప్త ఆందోళనలు

మోడీ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక, రైతుసంఘాల పిలుపు

విశాలాంధ్ర- రాజమహేంద్రవరం : కేంద్రంలో బిజెపి నేతృత్వ ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రాల్లో దాని భాగస్వామ్య పక్షాల ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 26న దేశ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఆందోళనకు కేంద్ర కార్మిక, రైతు సంఘాల పిలుపునిచ్చారు. కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాల నేతృత్వంలో నిర్వహించే ఈ ఆందోళనల్లో కార్మికులు, రైతులతో పాటు వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు కూడా భాగస్వామ్యం కావాలన్నారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణపై చర్చించేందుకు సీఐటీయూ, ఏఐటీయూసీ,రైతు సంఘం తదితర సంఘాల ఉమ్మడి సమావేశం సోమవారం సీపీఐ కార్యాలయంలో జరిగింది. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.ఎస్.మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయా సంఘాలకు చెందిన 12 మంది నాయకులు మాట్లాడారు. వ్యవసాయ రంగ కార్పొరేటీకరణ, జీవనోపాధులపై బిజెపి ప్రభుత్వాలు సాగిస్తున్న దాడులను తిప్పికొట్టాలని, కార్మిక, కర్షక ఐక్యతతో విశాల ప్రజా ఉద్యమాలను నిర్మించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

వ్యవసాయ కార్మికులు, కౌలు రైతుల కోసం చట్టం చేయాలని, సామాజిక వివక్ష, హింసను అంతం చేయాలని, వ్యవసాయ ఉత్పత్తి, సేక రణ, నిల్వ, అగ్రో- ప్రాసెసింగ్, సహకార సంఘాల అభి వృద్ధి చేయాలన్న డిమాండ్లు కూడా ప్రధానంగా కార్మిక, కర్షక నేతలు ప్రభుత్వం ముందుంచారు. ఈ సమావేశం లో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.సుందర్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్, బి.పవన్, రైతు సంఘం జిల్లా కన్వీనర్ సుబ్బారావు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు, జిల్లా కన్వీనర్ జట్లు లేబర్ యూనియన్ అధ్యక్షులు కే.రాంబాబు, సిపిఐ నగర కార్యదర్శి కొండల రావు, ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట లక్ష్మణ్, సీఐటీయూ నాయకులు రామకృష్ణ, రాంబాబు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

సచివాలయాల వద్ద సీపీఐ, బికెయంయు ఆందోళన

విశాలాంధ్ర - అమలాపురం : వివిధ సచివాలయాల వద్ద సిపిఐ, బికెయంయు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి ఇండ్ల స్థలాలు కోసం, గత ప్రభుత్వా పట్టాలు ఇచ్చి స్థలాలు చూపని సమస్యపైన, ఇచ్చిన ఇండ్ల స్థలాలు గ్రామంలో 3 సెంట్లు, పట్నంలో 2 సెంట్లు పెంపు చేసి పట్టాలు మార్పు చేసి ఇప్పించాలని, ఇండ్ల నిర్మాణానికి 5 లక్షలు అందజేయాలని, ఇండ్ల స్థలాలు ఉన్నవారికి 5 లక్షలు ప్రభుత్వం ఉచితంగా అనిపించి మిగిలిన మదుపు జాతీయ బ్యాంకురుణాలు ప్రభుత్వం గ్యారంటీ ఉండి ఇప్పించాలని వ్యవసాయ భూమి లేని నిరుపేదలకు 2 ఎకరాల వ్యవసా భూమి ఇవ్వాలని కోరుతూ ప్రభుత్వానికి సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా సంబంధిత గ్రామ,వార్డు సచివాలయాలల్లో అర్జీలు అంద జేశారు. ఈ కార్యక్రమాన్ని అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఈ నెలాఖరు వరకు కొనసాగించాలని సిపిఐ జిల్లా సమితి కార్యదర్శి సత్తిబాబు పిలుపునిచ్చారు.

దేవదాయ, ధర్మదాయ కౌలు రైతుల

జిల్లా సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర - రాజోలు : నవంబర్ 22 తేదీన ఉదయం 10 గంటలకు సఖినేటిపల్లి సమతా కళ్యాణ మండపంలో జరిగే దేవదాయ, ధర్మదాయ కౌలు రైతుల జిల్లా సదస్సును జయప్రదం చేయాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చెలిబోయిన కేశవ శెట్టి, సిపిఐ రాజోలు నియోజకవర్గ కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం మలికిపురంలో జరిగిన కౌలు రైతుల సమావేశంలో వారిరువురూ పాల్గొని రైతు నాయకులతో కలిసి రైతు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాదాయ, ధర్మాదాయ కౌలు రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు అన్నారు. ముఖ్యంగా అంతర్వేది లక్ష్మీనరసింహ స్వామి, నీలకంటేశ్వరస్వామి, రాఘవేంద్రస్వామి దేవస్థానానికి కౌలు రైతులు సక్రమంగా శిస్తులు చెల్లిస్తున్నప్పటికీ భూములను ఖాళీ చేయమని నోటీసులు ఇస్తున్నారని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచక పోవడంతో ఈ భూములన్నీ చౌడు భూములుగా మారిపోతున్నాయని, ప్రకృతి వైపరీత్యాలకు పంటలు దెబ్బతిన్నా నష్ట పరిహారం ఇవ్వడం లేదని దేవస్థానానికి శిస్తులు సక్రమంగా కడుతున్నారు. అయినప్పటికీ దేవస్థానం అధికారులు భూములు ఖాళీ చేయమని రైతులను తీవ్ర మనస్థాపానికి, ఆందోళనకు గురి చేస్తున్నారు అన్నారు. ఈ సదస్సుకు సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ కె రామకృష్ణ మరియు రైతు సంఘాల రాష్ట్ర నాయకులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని, ఈ సదస్సును విజయవంతం చేయడానికి కౌలు రైతులందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లి బుజ్జి బాబు, ఎస్సీ సొసైటీల సమాఖ్య అధ్యక్షులు గెద్దం ప్రభాకర్ రావు, మహిమ కోకోనట్ ప్రొడ్యూసర్స్ సంస్థ వ్యవస్థాపకులు ఓగూరి టాండన్ రాజ్, దీపాటి గంగాచలం, మేడిది యేసయ్య, దొండపాటి చిట్టి రాజు, పండు, చొప్పల రాజేశ్వరరావు, రామకృష్ణ, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు మంజూరుకు సీపీఐ డిమాండు

విశాలాంధ్ర - కాకినాడ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కాకినాడలో స్థానిక ఎస్ అచ్యుతాపురం సచివాలయం వద్ద వ్యక్తిగత అర్జీల సమర్పణ, ఇళ్ల స్థలాలపై ఆందోళన ధర్నా అప్పయ్య మంత్రా అధ్యక్షతన జరి గింది. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ, సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. కామిరెడ్డి బోడ కొండ మాట్లాడుతూ గత వైసిపి ప్రభు త్వం హాయంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో సెంటు చొప్పున ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం జరిగిందని, ఆయా ఇళ్ల స్థలాల పట్టాలకు సుదూరంగా నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో కేటాయించారని, అందులో చాలామంది పేదలకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు ఇంకా చూపించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గత వైసిపి ప్రభుత్వం హాయంలో ఏర్పాటు చేసిన లేఅవు ట్లను మార్పు చేసి పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని, రోడ్లు, విద్యుత్, త్రాగు నీరు, డ్రైనేజీ పారుదల వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలని, రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సచివాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గురుదేవ్, పైడయ్య, నరసయ్య, వెంక టేష్, అన్నపూర్ణ, గౌరి, లక్ష్మి, దుర్గా, ములుగు సత్యవతి, సుభద్ర పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - రాజోలు : సఖినేటిపల్లి మండలం గుడుముల గ్రామం లో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు దేవ రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేసారు. సోమవారం ఆయన ఆధ్వర్యంలో గుడి మూల సచివాలయం వద్ద గ్రామ స్థులు నిరసన వ్యక్తం చేసారు. అనం తరం గ్రామంలో అర్హులైన పేదలను గుర్తించి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సచివాలయ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లి బుచ్చిబాబు, నేలయ్య బాబు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగింపు

విశాలాంధ్ర - ఆలమూరు : మండలంలోని సందిపూడి గ్రామంలో ప్రధాన రహదారి చెంతన ఉన్న చెరువుగట్టు పరిసర ప్రాంతాల్లో ఆక్రమణలను పోలీస్, రెవిన్యూ సిబ్బంది కలిసి తొలగించారు. ఎంపీడీవో రాజు, ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో సోమవారం తొలగింపు కార్యక్రమాలు చేపట్టారు. గత కొంతకాలంగా చెరువుగట్టు పరిసర ప్రాంతాల్లో కొంతమంది పబ్లిక్ టాయిలెట్స్‌ను తొలగించి ఆ ప్రదేశాన్ని ఆక్రమించుకుని షెడ్లను నిర్మించుకున్నారు. ఇది గమనించిన పంచాయతీ అధికారులు స్పందించి ఆక్రమణలను ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ ఖాళీ చేయకపోవడంతో పోలీస్ బందో బస్తు, యంత్రాల సహకారంతో రెవెన్యూ సిబ్బంది మూడు షెడ్లను తొలగించారు. దీనితో ఆ ప్రాం తంలో కొంత సమయం పాటు ఉద్రిక్తతకు దారి తీసింది. పోలీస్ సిబ్బంది చాకచక్యంగా ప్రవర్తిస్తూ సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఒరిజినల్ దస్తావేజు పోయినది

అనపర్తి మండలం అనపర్తి గ్రామానికి చెందిన సత్తి రామకృష్ణారెడ్డి, S/o. వనమారెడ్డి (లేటు) అనే పేరుతో 594/2006 గల ఒరిజినల్ డాక్యుమెంట్ జిరాక్స్ నిమిత్తం వెళుతుండగా దారి మధ్యలో పడిపోయినది దస్తావేజు ఎవరికైనా దొరికినచో దయచేసి అందజేయగలరు.

మా అడ్రస్: సత్తి రామకృష్ణారెడ్డి
S/o. వనమా రెడ్డి, కుమ్మరి వీధి, అనపర్తి.
9849355767

దివ్యాంగురాలికి వీల్‌చైర్ అందజేత

విశాలాంధ్ర - ఏలూరు : కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో సోమవారం నూజివీడుకు చెందిన సంజనా ప్రియకు వీల్ చైర్‌ను జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సంజనాప్రియను పలకరిస్తూ బాగా చదువుకోవాలని సూచించారు. దివ్యాంగులకు ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ వారికి సహాయంగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగురాలైన సంజనాప్రియ అర్జీని పరిశీలిస్తూ ఆమెకు ప్రస్తుతం అందుతున్న ఆరువేల పెన్షన్ ను రూ.15 వేలకు పెంచే విషయంపై అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి ఆర్. విజయరాజు, డిఐఓ వెంకట లక్ష్మమ్మ, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటర్లపై అభ్యంతరాలు తెలపండి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర - భీమవరం : పట్టభద్రుల నియోజకవర్గం ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఉమ్మడి తూర్పు-పశ్చిమగోదావరి పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నిక ఓటర్ల జాబితా పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈసీఐ జారీచేసిన షెడ్యూల్ ప్రకారం ఓటర్ల జాబితా రూపొందించి, ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఓటర్ల జాబితా పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా తెలియజేయాలని సూచించారు. ఈసీఐ షెడ్యూల్ ప్రకారం నవంబర్ ఆరో తేదీతో ఫారం 18, 19 స్వీకరణ గడువు ముగిసింది అన్నారు. ఈనెల 20వ తేదీన డ్రాఫ్ట్ రోల్ ప్రచురణ ఉంటుందని, 23వ తేదీన డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా ప్రకటన, నవంబర్ 23 నుండి డిసెంబర్ 9 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరణ, డిసెంబర్ 25వ తేదీన క్లెయిమ్స్, అభ్యంతరాలు పరిష్కారం, అదే రోజు ఓటర్ల జాబితా ప్రచురణ, డిసెంబర్ 30 తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రకటించడం జరుగుతుందన్నారు. సమావేశంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ మర్రాపు సన్యాసిరావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి మరపట్ల శ్యాంబాబు, బిజెపి పార్టీ గోవర్ధన్, బహుజన సమాజ్ వాది పార్టీ ఎం.రత్నరాజు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ వంశి రెడ్డి, కె.రాజ్ కుమార్, ఆర్ జార్జి బాబు పాల్గొన్నారు.

ఫిర్యాదులపై సకాలంలో న్యాయం

ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్

విశాలాంధ్ర - నూజివీడు: నూజివీడు పట్టణ పోలీస్ స్టేషన్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ప్రతాప్ శివకిషోర్ ఫిర్యాదిదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ శివ కిషోర్ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పున రావృతం కాకుండా చూడాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని ఆదేశించారు.

డీఎస్సీ నోటిఫికేషన్ జాప్యం తగదు

విశాలాంధ్ర - అమలాపురం : రాజ్యాంగ విరుద్ధంగా ఎస్సీ వర్గీకరణ సాకుతో డిఎస్సీ నోటిఫికేషన్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయడం తగదని వెంటనే డిఎస్సీ నోటిఫికేషన్ వెంటనే రిలీజ్ చేయాలనే డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ వద్ద నిరసన తెలియజేశారు. ఈ ధర్నాకు మాలమహానాడు నాయకులు, బిఇడి అసోసియేషన్ నాయకులు , అభ్యర్థులు మద్దతు తెలియజేశారు. కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పండు అశోక్ కుమార్, జంగా బాబురావు, పెయ్యల పరశురాముడు, జల్లి శ్రీనివాస్, పెయ్యల చిట్టిబాబు, నాతి శ్రీనివాసరావు, గెల్లా రాజేంద్ర, గెద్దాడ బుద్ధరాజు, గెల్లా వెంకటేష్, కుంచే బాబులు, పోతుముడి రవికుమార్, గూటం సాయి, నక్కా సంపత్, ఉబ్బన శ్రీనివాస్, సాపే రమేష్ పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల కోసం ఆందోళన

విశాలాంధ్ర - నర్సాపురం : నరసాపురం మండలం రుస్తుంబాద సచివాలయంలో పేదలకు మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సచివాలయం వద్ద ధర్నా నిర్వహించి లబ్ధిదారులతో దరఖాస్తులు సచివాలయం కార్యదర్శికి అందచేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆరేటి మృత్యుంజయరావు, ఏపీమహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు నెక్కంటి జగదాంబ, మారడాల లక్ష్మి, రాములమ్మ, సీత, పెద్దిరాజు, భవాని పాల్గొన్నారు.

కామవరపుకోట : ఇల్లు లేని నిరుపేదలకు మూడు సెంట్లు ఇంటి స్థలం పిచ్చి ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుక ఇటుక సిమెంటు ఉచితంగా ఇచ్చి ఇంటి నిర్మాణానికి ప్రతి ఇంటికి రూ.5 లక్షలు ఆర్థిక సాయం ఇవ్వాలని సిపిఐ బికెఎంయు రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం సోమవారపు కోట మండలం కొత్తూరు కొండగూడెం సచివాలయాల వద్ద ధర్నా జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు పాల్గొన్నారు. కొత్తూరులో జరిగిన ధర్నాలు కే వి ఎస్ రాజుతో పాటు ప్రగడ వెంకటలక్ష్మి, కలిదిండి సరోజిని, ఎన్నం శెట్టి సుమిత్ర, భాష్యం శెట్టి వెంకటలక్ష్మి, ఎం శెట్టి అనిత, విజయలక్ష్మి పాల్గొని సచివాలయ కార్యదర్శి మనోజ్‌కు వీఆర్వో సాయిల రమేష్ బాబుకు వినతిపత్రం అందించారు. టీవీఎస్ రాజు బుచ్చి బాబు, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షుడు మందపాటి ధర్మారావు, మందపాటి లావణ్య, సరోజిని, పెద్ద మల్లమ్మ నిరుస్తున్నవ్య పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : రాష్ట్రంలో ఉన్న నిరుపేద ప్రజలకు కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం, పట్టణాలలో రెండు సెంట్లు ఇంటి స్థలం, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి, ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు. సిపిఐ పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు మండలంలో మంగపతి దేవి పేట, రాజవరం, ఎర్రంపేట గ్రామాలలో గ్రామ పంచాయతీల వద్ద సిపిఐ పార్టీ నాయకులు పంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రేలా నరసింహారావు, దుగ్గిరాల నారాయణరావు, చింతలపూడి దుర్గారావు, గుద్దే శ్రీను, వేల్పుల దుర్గరావు, జాక్కు కోటేశ్వరరావు, తేలే దుర్గారావు, అగ్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

కుక్కునూరు: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం,సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర పిలుపు మేరకు సోమవారం మండలంలోని అమరవరం సచివాలయం ఎదుట నాయకులు ఆందోళన చేపట్టారు. అనంతరం సచివాలయ సిబ్బందికి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు కొన్నె లక్ష్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘ మండల అధ్యక్షుడు కూరాకుల. బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం : సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం జంగారెడ్డిగూడెం మండలంలోని పేరంపేట, పంగిడిగూడెం సచివాలయాల దగ్గర ఇల్లు లేని నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించేందుకు ఐదు లక్షలు ఇవ్వాలని ఇల్లు లేని వారితో వ్యక్తిగత అర్జీలు ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వెంకటరమణ రాజు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వసంతరావు, శ్రీరాములు, చిలివిరెడ్డి వెంకటరెడ్డి, జగన్నాథ కృష్ణ, పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆలమూరు : సిపిఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఇంటి స్థలం లేని పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు స్థలము, గృహ నిర్మాణానికి 5లక్షలు ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించాలని మండల శాఖ బికెఎంయు ఆధ్వర్యంలో ఆలమూరు గ్రామ సచివాలయంలో ఇంటి స్థలం దరఖాస్తులు అందజేసినట్లు బికెఎంయు జిల్లా కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి రవి కుమార్, ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి జిల్లా కన్వీనర్ శ్యామ్, ఎస్టియు మాజీ నాయకులు ఏసురాజు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - రావులపాలెం : సీపీఐ,బికెఎంయు రాష్ట్ర సమితి పిలుపు మేరకు కొత్తపేట నియోజకవర్గం రావులపాలెంలో ఇంటి స్థలాల కోసం సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దరఖాస్తులను తహశీల్దార్‌కు ఇచ్చారు. మహిళా సమైక్య మండల కన్వీనర్ రోజా, వ్యవసాయ కార్మిక సంఘంజిల్లాకౌన్సిల్‌సభ్యులు రామిరెడ్డి పాల్గొన్నారు.

భూ నిర్వాసిత రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలి

కొత్త అవార్డు ప్రకారం పరిహారం చెల్లించాలి
ఏలూరు కలెక్టరేట్ ముందు భూ నిర్వాసిత రైతులు ధర్నా

విశాలాంధ్ర-ఏలూరు: చింతలపూడి ఎత్తిపోతల పథకం భూ నిర్వాసిత రైతులకు 2015,2016లలో ఇచ్చిన అవార్డు రద్దు చేసి కొత్త అవార్డు ప్రకారం పరిహారం చెల్లించాలని, ఎకరాకు రూ.50 లక్షల పరిహారం ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ చింతలపూడి ఎత్తిపోతల పథకం భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా కలెక్టరేట్ ముందు భూ నిర్వాసిత రైతులు సోమవారం ధర్నా నిర్వహించారు. ప్రైవేట్ మార్కెట్ ధర ప్రకారం పరిహారం చెల్లించాలని, కొత్త అవార్డు ఇవ్వాలని, భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి దొంతా కృష్ణ, చింతలపూడి ఎత్తిపోతల పథకం భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ నాయకులు ఎస్.వరలక్ష్మి, కుప్పాల చెన్నయ్య మాట్లాడారు. 2015, 2016లలో భూసేకరణకు నోటిఫికేషన్లు ఇచ్చి అవార్డు అవార్డు ఇచ్చారని, ప్రభుత్వం వద్ద నిధులు లేవనే పేరుతో 9 సంవత్సరాల తర్వాత పాత అవార్డు ప్రకారం పరిహారం ఇస్తామని ప్రభుత్వం చెప్పడం అన్యాయమన్నారు. గత 9 సంవత్సరాలుగా భూమి విలువ అనేక రెట్లు పెరిగిందన్నారు. పాత అవార్డు ప్రకారం అయితే రైతు కోల్పోయిన భూమికి ఎకరాకు ప్రైవేట్ మార్కెట్ ధర ప్రకారం రైతుకు పావు ఎకరం కూడా రాదన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయకుండా తక్కువ పరిహారం ఇచ్చి ప్రభుత్వం అన్యాయం చేయాలని చూడడం తగదన్నారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం భూములు కోల్పోతున్న నిర్వాసిత రైతులకు పూర్తి న్యాయం చేయవలసి ఉందన్నారు. భూసేకరణ సందర్భంగా గ్రామ సభలు కూడా నిర్వహించేదన్నారు. ప్రభుత్వ అవసరాలు కోసం భూసేకరణ చేస్తే 70శాతం ప్రజల ఆమోదం పొందవలసి ఉందన్నారు. ఎత్తిపోతల పథకం పరిధిలో ఉన్న చెరువులు, కుంటలకు నీళ్లు ఇచ్చే విధంగా డిజైన్ మార్పు చేయాలన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు వెంటనే పూర్తి చేసి మెట్ట ప్రాంత భూములకు సాగునీరు అందించాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి కి భూ నిర్వాసిత రైతులు వినతిపత్రం అందజేశారు. భూముల కోల్పోతున్న రైతులతో స్వయంగా సమావేశం జరిపి రైతులు అభిప్రాయాలు సేకరించిన్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగ్గవరపు ప్రసాద్ రెడ్డి, మా ఊరి సత్యనారాయణ రెడ్డి, భీమిరెడ్డి మాధవరెడ్డి, కటారి చెన్నయ్య,కె.ప్రసాద్, మాలెంపాటి శ్రీనివాస్, వీరమ్మ,వేల్పుల వెంకటేష్‌లు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - అనపర్తి :

కార్తీక మాసం పురస్కరించుకుని స్థానిక పాతవూరులో గల శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో కర్రి రామారెడ్డి గంగాభవాని దంపతులు, కుమారుడు అరుణ్ స్వరూప్ పేదలకు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. సోమవారం రామారెడ్డి దంపతులు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి , సుమారు 200 మందికి దుప్పట్లతో పాటు అల్పాహారం అందించారు.

పుస్తక పఠనానికి గ్రంథాలయాలు

విశాలాంధ్ర - కొవ్వూరు : కొవ్వూరు ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయములో నిర్వహి చుచున్న 57 వ జాతీయ గ్రం థాలయ వారోత్సవాలలో భా గంగా కవి సమ్మేళనం ఏర్పాటు చేయడ మైనది. ఈ కార్యక్రమంలో తుట్టగుంట భైరవమూర్తి, రిటైర్డ్ తెలుగు పండిట్ అధ్యక్షత వహించగా రాయప్రోలు కామేశ్వర శర్మ, రిటైర్డ్ లెక్చరర్, కవి, పుస్తక రచయిత శ్రీ అని పెద్ది జగన్నాథ శాస్త్రి, రిటైర్డ్ తెలుగు పండిట్ శ్రీ చామర్తి విశ్వనాథం మరియు యువ కవి ఎం.రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన భైరవమూర్తి మాట్లాడుతూ గ్రంథము అంటే ముడి, గంధి కలది గ్రంథము అలాంటి గ్రంథాలు అన్ని ఒకే చోట లభించేది గ్రంథాలయము. పిల్లలకు శతక గ్రంథాలు నేర్పించాలి దానిలో భాష, నీతి లోకజ్ఞానం ఉంటాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశ్వనాథ శర్మ చదువు కోకపోతే అజ్ఞాని అవుతాడు, చదివేతే మంచి, చెడు అనే భే దం తెలుస్తుంది. పూలవనము కన్నా, పుణ్యగుడికన్నా పుస్త కము గొప్పది అని పుస్తకం గొప్పదనం గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాయప్రోలు కామేశ్వర శర్మ పుస్తక పఠనానికి, ఈ-బుక్కు చాలా భేదం ఉంది. ప్రత్యక్షంగా చదివిన దానికి, కంప్యూటరులో చదివిన దానికి చాలా తేడా కలదు. పుస్తకం ప్రత్యక్షంగా చదివితే దానిలో సమాచారం మెదడులోకి దూసుకుపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జగన్నాథశాస్త్రి శిల్పి, శిల్పాన్ని చెక్కి తీర్చిదిద్ది విగ్రహంలా తయారు చేస్తాడు అలాగే గురువు శిష్యుడిని సమగ్రంగా తీర్చిదిద్దుతాడు. ఆ శక్తి గ్రంథ పఠనం వలన కలుగుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువ కవి .రాజు చెప్పిన "జ్ఞాన నిలయం" అనే కవిత పిల్లలను ఆకట్టుకొంది. పుస్తకమే జ్ఞాన నిధి అని తెలియజేసారు. సాంస్కృత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవర్ధనం శ్రీనివాసమూర్తి సభను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఉద్యోగులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, పాఠకులు మరియు వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు జూనియర్స్ మరియు సీనియర్స్ విభాగంలో క్విజ్ పోటీలు నిర్వహించుట జరిగినది. ఈ పోటీలలో సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొ న్నారు. ఎన్.రాఘవేంద్రరావు క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొవ్వూ రు గ్రేడ్.1 లైబ్రేరియన్, ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయం, జి. వి.వి.ఎన్.త్రినాథ్ పాల్గొన్నారు

ఘనంగా మహారాష్ట్ర బ్యాంకు వార్షికోత్సవం

విశాలాంధ్ర - యానాం : యానాం నియోజకవర్గంలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మొదటి వార్షికోత్సవం మేనేజర్ జి సుధా కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. స్థానిక ఎమ్‌జిజి రోడ్ లోని బ్యాంక్ ఆవరణలో ప్రముఖ వ్యాపారస్తులను, ఖాతాలను పిలిచి తమ బ్యాంకు ద్వారా అందిస్తున్న పలు కార్యక్రమాలు గురించి వివరించారు. అనంతరం భారీ కేక్‌ని కట్ చేసి ప్రముఖులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, మేనేజర్ పి సాయి రామకృష్ణ, హెడ్ క్యాషియర్ గంగాధర్, వి సురేష్ కుమార్, ఎం శిరీష, అదేవిధంగా ప్రముఖ వ్యాపారవేత్తలు మాజేటి సత్య భాస్కర వెంకటేశ్వర్, మల్లాడి సామ్యూల్, గోల్డెన్ ఎంటర్‌ప్రైజెస్ అధినేత మధు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో అర్జీలు పరిష్కరించాలి : కలెక్టర్ షణ్మోహన్

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజల నుంచి అందుతున్న అర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిచ్చి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం(పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ. సత్యనారాయణబీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కెఆర్‌సిజి రత్నమణి, కేవస్ఈజెడ్ ఎస్డీసీ రామలక్ష్మి, సీపీవో పీ త్రినాథ్ ఇతర అధికారులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్ర

మైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలగింపు వంటి అంశాలకు చెందిన మొత్తం-314 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులు ఎప్పటికప్పుడు పురస్కరించబడాలన్నారు. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అర్జీదారుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్‌లో నమోదు చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఆయా మండలాలలోని హౌసింగ్ లేఅవుట్లను విధిగా పర్యటించాలని ఆయన సూచించారు. హౌసింగ్ లేఅవుట్‌లో గృహాలు త్వరిత గతిని నిర్మాణాలు పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు మండల ప్రత్యేక అధికారులు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ప్రతి వారం గృహ నిర్మాణాల ప్రగతిని సమీక్షించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధి కారులు అధిపతులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా చీపురుపల్లి రహదారి

విశాలాంధ్ర - సీతానగరం:

మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపిడిఓ ఎమ్ భారతి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక జరిగింది. దీనిలో నాలుగు అర్జీలు అర్జీ దారులు సమర్పించారు. వీటిలో చీపురుపల్లి గ్రామ పంచాయితీ ప్రజలు చీపురుపల్లి, చినకొండేపూడి ప్రధాన రహదారి అధ్వానంగా ఉంది అని అలాగే ఒక చోట రోడ్డుకి రెండు పెద్ద రంధ్రాలు పడి ప్రమాద కర స్థితిలో ఉన్నాయని వీటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గత ప్రభుత్వంలో మంజూరు చేసిన ఇళ్ళ స్థలాల వద్ద ఒక విద్యుత్ స్థంభం ప్రమాద కర స్థితిలో ఉందని వెంటనే చర్యలు తీసుకొని ప్రమాదం జరగకుండా చర్యలు చేపట్టాలని కోరారు. రాపాక గ్రామ పంచాయితీ పరిధిలో శ్రీరామ నగరం వద్ద త్రాగు నీరు రావడం లేదు అని మరొక అర్జీ వచ్చిందని ఎంపిడిఓ అన్నారు. ఈ అర్జీలను సంబంధిత శాఖ అధికారులు బదిలీ చేసి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ చంద్ర శేఖర్, ఏ పి ఓ నాగ శేష వేణి, గొలిశెట్టి అచ్చారావు, అబ్బులు, తులసి, బ్రహ్మ%శీ% తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్‌ను వెంటనే అరెస్టు చేయాలి

విశాలాంధ్ర - కడియం :

పేదల ఇసుకను దోచుకుంటున్న కాంట్రాక్టర్ ను అరెస్ట్ చెయ్యాలని ఫిషర్ మేన్ కోఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ సాక కిరణ్ కుమార్ అన్నారు. సాక కిరణ్ కుమార్ మరికొంతమంది తో కలిసి కడియం మండల వైసిపి అధ్యక్షులు, జేగురుపాడు సర్పంచ్ యాదల సతీష్ చంద్ర స్టాలిన్ ఆధ్వర్యంలో కడియం సిఐ అల్లు వెంకటేశ్వరరావు, తహసీల్దార్ కె పోసిబాబు లకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుకను తవ్వి తీసే ఒప్పందం కుదుర్చుకున్న కాంట్రాక్టర్ ఎల్ 2, వారి బినామి అయిన అమలాపురానికి చెందిన ఆకుల బాబి, మరికొంత మంది నిబంధనలకు విరుద్ధంగా యంత్రాలను వినియోగించి ఇసుకను తవ్వుతున్నారన్నారు. రాత్రి వేళల్లో ఎటువంటి మైనింగ్ చేయరాదని నిబంధనలలో ఉన్నప్పటికీ నవంబర్ 17, 2024 సాయంత్రం 6 తర్వాత ఇసుకను త్రవ్వించారని అన్నారు. ఐదు భారీ యంత్రాలను వినియోగించి, వందల కొలది లారీలను నదీగర్భం లోకి ప్రవేశపెట్టి ఇసుకను తరలించినట్లు చెప్పారు. ఇసుక ర్యాంపును ఆనుకొని వేలాది ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయని, జియో కోఆర్డినేట్ పరిధిలో కాకుండా కాంట్రాక్టర్ కు నచ్చిన చోట ఇసుకను తవ్వుతున్నారని, ఇలా ఇష్టం వచ్చినట్టు తవ్వడం వల్ల వరదల సమయంలో వ్యవసాయ భూములు కొట్టుకుపోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోయి, తద్వారా సర్వరి వ్యవసాయం మనుగడకే ప్రమాదం ఏర్పడుతుందని తెలిపారు. అలానే యంత్రాలను వినియోగించడం వల్ల వందలాది మంది కూలీలకు ఉపాధి కరువు అవుతుందని తెలిపారు. సదరు విషయాలపై తక్షణం విచారణ జరిపించాలని, గత రాత్రి ఇసుకను అక్రమంగా తరలించుకు పోయిన ఎల్ 2 కాంట్రాక్టర్, అతని బినామీ ఆకుల బాబి మరియు అతనికి సహకరించిన మరికొంతమంది మీద చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

విశాలాంధ్ర - గండేపల్లి :

గండేపల్లి మండలం తాళ్లూరు, నీలాద్రిరావు పేట గ్రామాల్లో సోమవారం ఎంపీడీవో నాతి బుజ్జి హౌసింగ్ లే అవుట్‌లను పరిశీలించారు. త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు చేయాలని లేకపోతే సొమ్ములు విడుదల కావని స్పెషలాఫీసర్ ఎంపీడీవో నాతి బుజ్జి అన్నారు. లబ్ధిదారులను కలిసి రూఫ్ లెవెల్, రూఫ్ స్లాబ్ లెవెల్‌లో ఉన్న లబ్ధిదారులు డిసెంబర్ 31,2024 లోపుగాను, మిగిలిన లబ్ధిదారులు మార్చి 31, 2025 లోపుగా ఇళ్ళ నిర్మాణం పూర్తి చేయాలి. గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మేస్త్రీలకు ఎంపీడీవో తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏఈ హౌసింగ్ బి రాంబాబు, పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిత్య యూనివర్సిటీలో సెమినార్

విశాలాంధ్ర - గండేపల్లి

: ఆదిత్య యూనివర్సిటీ ఐ క్యాడా ఐకనెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు, పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలు మరియు విద్యా రంగం మరియు పరిశ్రమ మధ్య ఉన్న విభేదాలు తగ్గించేందుకు మార్గదర్శనం చేయడం అనే ప్రధాన అంశాలపై చర్చించారు. ఈ సదస్సులో నిపుణులు శ్రీనివాస్ యామ్జుల, మోడెర్నా మాజీ వైస్ ప్రెసిడెంట్ (క్లౌడ్ మరియు డిజిటల్ ప్లాట్‌ఫార్మ్స్), షేక్ ఆసిఫ్ బాషా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, వెంకట్ మాచవోలు, ఐ క్యాడా సీఈఓ, విద్యార్థులకు పరిశ్రమలో దారిచూపే సూచనలు, మార్గదర్శకాలు అందించారు. విద్యార్థులు ఉపాధి రంగంలో ఎదుర్కొనే సమస్యలు, సాంకేతిక మార్పులు, శిక్షణ ప్రాధాన్యత వంటి అంశాలపై విస్తృత చర్చ జరిగింది. ఈ కార్యక్రమం ఒక ప్రత్యేకత ఏమిటంటే, విద్యార్థుల ఉత్సాహాన్ని పెంపొందించేందుకు ప్రత్యేకంగా ఒక క్విజ్ పోటీ కూడా నిర్వహించారు. ఈ క్విజ్ ద్వారా విద్యార్థుల పరిశీలనా శక్తి, ఆలోచనా ధోరణి మరియు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఉండే సామర్థ్యాలను పరీక్షించారు. ఈ క్విజ్ పోటీలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ఐ క్యాడా సీఈఓ వెంకట్ మాచవోలు, డిప్యూటీ ప్రో-చాన్సలర్ డా ఎం శ్రీనివాస్ రెడ్డి మరియు ఫ్రెష్మాన్ ఇంజనీరింగ్ అసోసియేట్ డీన్ డా ఏ వాసవి అందజేశారు.

వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

విశాలాంధ్ర - కరప :

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని కరప, వేలంగి శాఖ గ్రంథాలయాలలో సీనియర్ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను కరప లైబ్రేరియన్ ఫణీంద్ర కుమార్, వేలంగి లైబ్రేరియన్ పివి రంగయ్య నిర్వహించామని పేర్కొన్నారు. ఈ పోటీలను అంబేద్కర్ రాజ్యాంగంలో స్త్రీ పాత్ర, సామాజిక మాధ్యమాల ప్రభావం, చిత్రలేఖనం ఇటువంటి వాటిపై పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు మారినా.. సమస్యలు పరిష్కారం కావే..!

కొవ్వూరు యానాద కాలనీ మహిళలు

విశాలాంధ్ర - కొవ్వూరు : దీర్ఘకాలిక సమస్యలతో యానాదకాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే సమస్యలను పరిష్కరించాలని ప్రగతిశీల మహిళా సంఘం అధ్యక్షురాలు ఈ మల్లిక తెలిపారు. సోమవారం కొవ్వూరు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఆర్డీవో రాణి సుస్మితకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లికా మాట్లాడుతూ కొవ్వూరు పట్టణంలోని 18 వ వార్డు యానాది కాలనీలో సమస్యలు సమస్యలుగానే ఉన్నాయని వాటిని పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. సుమారు 50 సంవత్సరాల క్రితం కొవ్వూరు పట్టణంలో యానాదులకు కాలనీ ఇచ్చి ఇళ్లను నిర్మించడం జరిగిందని కాలక్రమమైన ఇల్లు శిధిలమై పోయాయన్నారు. మారుతున్న కాలంతో పాటు కుటుంబాలు పెరుగుతూ వచ్చాయని ఒకే ఇంట్లో మూడు నాలుగు కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయన్నారు ముఖ్యంగా త్రాగునీరుకు చాలా ఇబ్బందులు పడుతున్నారని కుళాయి నీరు అందించిన సమయంలో కూలీ పనులకు వెళ్ళవలసిన పరిస్థితులు కలుగుతున్నాయని చేతి పంపు ఏర్పాటు చేసి త్రాగునీరు అందించాలని కోరారు మరుగుదొడ్లు లేక మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రతి ఇంటికి మరుగుదొడ్డు కట్టించాలని కోరారు డ్రైనేజీ నీరు వర్షములు పడిన సమయంలో ఇంటిలోకి ప్రవహిస్తుందని అర్హులైన లబ్ధిదారులకు పక్కా గృహాలను కట్టించాలని డ్రైనేజీ వ్యవస్థను క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు పాల్గొన్నారు.

యానాంలో ఘనంగా పాత్రికేయ దినోత్సవం

విశాలాంధ్ర - యానాం : యానంలో పాత్రికేయ దినోత్సవం సందర్భంగా యానాం మరియు తాళ్లరేవు మండలానికి చెందిన పలువురు పాత్రికేయులను పాత్రికేయ దినోత్సవ సందర్భంగా యానాం ప్రముఖ వ్యాపారవేత్త తోటరాజు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిపూడి శివన్నారాయణ పాత్రికేయులను వారి యొక్క ఆవశ్యకత విలువలను గుర్చి ప్రసంగిస్తూ ప్రజలకు ప్రజా నాయకులకు ప్రభుత్వాలకు వారధి వంటి వారిని సమాజంలో పాత్రికేయుల పాత్ర చాలా విలువైనదని కొనియాడారు. అనంతరం పాత్రికేయులు అందరికీ చిరు సత్కారం చేసి తేనేటి విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త సీనియర్ రాజకీయ నాయకులు తోటరాజు మాట్లాడుతూ ఇప్పటి వరకు ఒక లెక్క. రేపటి నుండి మరో లెక్క అని రాబోయే జనవరి మొదటి రోజు నుండి ప్రతి ఒక్కరికి సహాయం చేయడానికి అందుబాటులో ఉంటానని ప్రస్తావించారు. శనివారం రాత్రి స్థానిక జీవీఎస్ సమావేశాల్లో జరిగిన జాతీయ దినపత్రిక దినోత్సవం మాట్లాడారు సమాజ సేవలో తాను సైతం ముందుంటానన్నారు. ఇప్పటివరకు ఒక లెక్క రేపటి నుండి మరో లెక్క అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సమాజ సేవలు నిరంతరం అలుపెరగని సేవలందిస్తున్న విలేకరులు నాయకులను తయారు చేయడంలో కీలకపాత్ర పోషిస్తారని అన్నారు నాయకులు వస్తూ ఉంటారు అని పోతూ ఉంటారని వారి ఉన్నతకు పాటుపడేది జర్నలిస్టులు అన్నారు. కానీ నాయకులు జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడరని దీనిపై జర్నలిస్టులు ప్రశ్నించకపోవడం వల్లనే ఇది జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు తన సంక్షేమానికి పనిచేయడం జరిగిందని రానున్న ఏడాది జనవరి ఒకటి నుండి ప్రజలు సంక్షేమానికి కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నాను అన్నారు. ఎవరికీ ఈ కష్టం వచ్చినా తాను ముందుకు వస్తానని ఒక ఫోన్ కాల్ చేస్తే వారు ముందు ఉంటాను అన్నారు. జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా తానున్నానని మర్చిపోవద్దు అని అన్నారు. ఈ సభలో ముమ్మిడివరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కుడిపూడి శివన్నారాయణ మాట్లాడుతూ సమాజంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష పాత్ర పోషించేది జర్నలిస్టులు అన్నారు. ప్రజల సంక్షేమానికి నిరంతరం హీరోలు పాత్ర పోషించేది జర్నలిస్టులు అన్నారు. వారి పదునైన అక్షరాలతో దిక్సూచిగా నిలుస్తారన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఎక్కడ ఏం జరిగినా పత్రికల ద్వారా సమాచారాన్ని ప్రజలకు తెలియజేశారు. ఈ సభలో తోటరాజు తనయుడు పవన్ నాయకులు సీనియర్ జర్నలిస్టులు సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో యానం, తాళరేవు జర్నలిస్టులను దుస్సాలువాలు, మెమెంటోళ్ళతో తోటరాజు శివన్నారాయణ సత్కరించారు.

అన్న క్యాంటీన్‌లో భోజనాలు వడ్డించిన నవీన్

విశాలాంధ్ర - జగ్గంపేట : స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌లో టీడీపీ కాకి నాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ పేదలకు భోజనాలు వడ్డించారు. జగ్గంపేట సత్య శ్రీ కేబుల్ నెట్వర్క్ అధినేత ఎలుబండి గంగరాజు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, టీడీపీ నేతలు మారిశెట్టి భద్రం, బుర్రి సత్తిబాబు, నీలం శ్రీను, బద్ది సురేష్, రాయి సాయి పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-దేవరపల్లి: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ దేవరపల్లి మండల శాఖ నూతన కౌన్సిల్ ఎన్నిక సోమవారం దేవరపల్లి మెయిన్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా జరిగింది. ఈ నూతన కౌన్సిల్ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా నల్లజర్ల మండలం నుండి జిల్లా కార్యదర్శి సి హెచ్ మనోహర్ ఎన్నికల పరిశీలకులుగా తూర్పుగోదావరి జిల్లా గౌరవ అధ్యక్షులు ఉస్సే శంకరం వ్యవహరించారు . కాగా ఈ నూతన కౌన్సిల్‌లో దేవరపల్లి మండల శాఖ అధ్యక్షులుగా లింగం కొంటి రామారావు ప్రధాన కార్యదర్శిగా కొల్లి శ్యాంసుందర్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఇతర పోర్ట్ పోలియోలు మండల గౌరవ అధ్యక్షులు ఒరుగంటి శివ నాగ ప్రసాద్ రాజు సహ అధ్యక్షులు మర్రి అబ్బులు మహిళా అధ్యక్షురాలు ఏ నరసమ్మ కోశాధికారిగా కొమారపు ఉమాకాంత్, ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమానికి సుమారు 50 మంది యూనియన్ కార్యకర్తలు హాజరయ్యారు . నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు రామారావు మాట్లాడుతూ హక్కుల కోసమే కాదు, బాధ్యతలు కోసం కూడా యుటిఎఫ్ ఎప్పుడు ముందుంటూ ఉత్తమ విద్యార్థుల్ని తయారు చేయడంలో కీలకపాత్ర వహిస్తుందని తెలియజేశారు.

సైబర్ కేటుగాళ్ల ఉచ్చులో పడొద్దు

విశాలాంధ్ర - గోపాలపురం : వ్యక్తులను సులువుగా మభ్యపెట్టి సైబర్ నేల నేరాలకు పాల్పడే కేటుగాళ్ల ఉచ్చులో పడవద్దు అని ఎస్సై కే సతీష్ కుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని చిట్యాల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం ఎస్ ఐ కే సతీష్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక నేరాలకు పాల్పడే ముఠా ఖాతాదారులకు ఫోన్ చేసి మీ ఖాతాకు సంబంధించిన వివరాల విషయమై అడుగుతున్నామంటూ ఓటిపి ద్వారా తమ ఖాతాల్లోని విలువైన సొమ్మును కొల్లగొడుతున్నారని, ఇప్పటికే ఆయా బ్యాంకుల పరిధిలో ఓటిపి సివివి తదితర వివరాలు గోప్యంగా ఉంచుకోమని తెలియజేస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు మరియు స్థానిక ప్రజలకు సైబర్ నేరాలు, వాటి నివారణ, సురక్షితమైన ఆన్‌లైన్ లావాదేవీలు గురించి వివరించారు. కార్యక్రమంలో, సైబర్ మోసాలు, ఫిషింగ్, కాల్-కలర్ ఐడీ స్కామ్స్, ఇతర సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఇంకా, ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ మరియు ఆన్‌లైన్ లావాదేవీలను సురక్షితంగా ఎలా నిర్వహించాలో కూడా వివరించబడింది. ఈ అవగాహన కార్యక్రమం ప్రజలలో సైబర్ నేరాలపై జాగ్రత్తలు తీసుకోవడాన్ని పెంచటానికి, అలాగే వాటి నివారణ కోసం తగిన చర్యలు తీసుకోవాలని గోపాలపురం ఎస్ఐ వివరించారు.

బాలలను పనిలో చేర్చుకోవడం నేరం

విశాలాంధ్ర - ఆలమూరు : 18 సంవత్సరాలలోపు బాలలను పనిలో చేర్చుకోవడం చట్టరీత్యా నేరమని రాజోలు సహాయ కార్మిక అధికారి కంభంపాటి భాస్కర్ రామాంజనేయ శర్మ తెలియజేసారు. సోమవారం బాల కార్మిక తనిఖీల్లో భాగంగా ఆలమూరు మండలంలో ఇటుక బట్టీలు, షాపుల్లో బాల కార్మిక శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. దీనిలో పోలీస్, ఐసిడిఎస్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ వారు పాల్గొని ఇటుకబట్టి యజమానులకు 18 సంవత్సరాలలోపు బాలలని పనిలో పెట్టుకోవద్దని తెలియజేశారు. 18 సంవత్సరాలలోపు పిల్లలు ఉంటే సమీప పాఠశాలల్లో చేర్పవలసిందిగా వారికి సూచించారు. అదే విధంగా షాపులు, హోటల్స్‌లో కూడా తనిఖీలు చేసి బాల కార్మికులను పనిలో పెట్టుకోవద్దని అందరినీ హెచ్చరించారు. ఎవరైనా 18 ఏళ్ల లోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే వారు బాల కార్మిక నిరోధక చట్టం 1986 ప్రకారం శిక్షార్హులు అవుతారన్నారు. కా ర్యక్రమంలో కార్మిక శాఖ అధికారులు, ఐసిడిఎస్ సిడిపిఓ పి శారద, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

విశాలాంధ్ర- దేవరపల్లి: దాతల సహకారం ఎంతో అభినందనీయమని కాకినాడ రీజనల్ జాయింట్ డైరెక్టర్ పాఠశాల విద్య జోన్ టు జి నాగమణి అన్నారు. దేవరపల్లి మండలం రామన్నపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్లో సోమవారం విజయవాడకు చెందిన దాతలు నెక్కలపూడి అంజయ్య ఉషమ్మ దంపతుల కుమారుడు నక్కలపూడి పవన్ కుమార్ కరోనా సమయంలో మృతి చెందారు . వారి కుమారుడు జ్ఞాపకార్థం ఆరు లక్షల 50 వేల రూపాయలతో రామన్నపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ లో మల్టీపర్పస్ హాల్ యోగ డైనింగ్ హాల్ నిర్మాణం చేపట్టారి దీనిని సోమవారం నక్కలపూడి కిరణ్ దంపతులు ప్రారంభించారు. అలాగే క్రీడాకారుల 60 మందికి క్రీడా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా కాకినాడ రీజనల్ జాయింట్ డైరెక్టర్ పాఠశాల విద్య జోన్ 2 జి నాగమణి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో స్కూలు అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అభినందనమని అని అన్నారు పాఠశాల విద్యార్థులు క్రమం తప్పకుండా స్కూల్ కి వచ్చేలాగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆమె ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం పేరం రవీంద్రనాథ్ పిఈటి టి సరస్వతి గ్రామ సర్పంచ్ కూచిపూడి బుల్ల రావు టిడిపి నాయకులు పరిమి శ్రీరామ్రామకృష్ణ మాజీ జెడ్పిటిసి కోయిలమూడి సుధారాణి మండల విద్యాశాఖ అధికారి ఎం తిరుమల దాసు పలు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు ఈ సందర్భంగా కార్తీక వన సమారాధన పురస్కరించుకుని 600 మంది విద్యార్థులకు గ్రామస్తులకు నక్కలపూడి అంజయ్య ఉషమ్మ దంపతుల కుటుంబం భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు

ఆరోగ్య సంరక్షణలో
ఫార్మాసిస్టుల పాత్ర కీలకం :డ్రగ్ ఇన్స్పెక్టర్ కళ్యాణి

విశాలాంధ్ర - రాజానగరం : ఆరోగ్య సంరక్షణలో ఫార్మాసిస్టుల పాత్ర ఎంతో కీలకమని రాజమహేంద్రవరం రూరల్ డ్రగ్ ఇన్స్పెక్టర్ పి.కళ్యాణి అన్నారు.63వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలను పురస్కరించుకొనిఇండియన్ ఫార్మాస్యూటికల్ సంఘం,గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ, వికాస్ ఫార్మసీ కలశాల సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని గైట్ కళాశాల ప్రాంగణంలో వారం రోజులు పాటు జరగనున్న ఫార్మసీ వారోత్సవాలను సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.తొలిరోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డ్రగ్ ఇన్స్పెక్టర్ పి.కళ్యాణి జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవితంలో ప్రతీ విద్యార్థి అంకిత భావంతో ప్రతీ రోజూ నూతన విషయాలు తెలుసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు.ఫార్మా రంగంలో భవిష్యత్తు అపారం అని చెప్పారు.విద్యార్థులు లేబరేటరీలో యంత్ర పరికరాలు నిర్వహణలో మెరుగుపరుచుకోవాల న్నారు. గైటట్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ యండి ధనరాజ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జాతీయ ఫార్మసీ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు,విద్య వైద్య ఆరోగ్యం పై అవగాహన కలిగిస్తున్నాయన్నారు. వికాస్ ఫార్మసీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.మురళీధర్ మాట్లాడుతూ ఫార్మాసిస్టు ప్రపంచవ్యాప్తంగా మంచి నమ్మకం కలిగి ఉన్నారన్నారు. ఫార్మాసిస్టుల యొక్క సేవలు పట్టణాలు నుండి గ్రామీణ ప్రాంతాలకు మరింతగా విస్తరించాల్సిన అవశ్యకత ఉందన్నారు. గైటట్ ఫార్మసీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రామచంద్రన్ మాట్లాడుతూ విద్యార్థుల పారిశ్రామిక వ్యవస్థాపకులు కావాలనీ, దేశంలో ఎక్కువ మందికి ఉపాధి కల్పించాలి అన్నారు.